జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 126 విశాఖపట్నం | గురువారం 12 జనవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

# జగనన్నతోడు 6వ విడత విడుదలలో సీఎం


అమరావతి బ్యూరో :చిరు వ్యాపారులు ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధితోపాటు సమాజానికి కూడా మేలు చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణం కింద పదివేల రూపాయలు ఇచ్చే జగనన్న తోడు పథకం నిధులు రూ.395 కోట్లను, వడ్డీ కింద రూ.15.17 కోట్లను ఆయన బుధవారం విడుదల చేశారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 3.95 లక్షలమంది చిరు వ్యాపారులకు తాజాగా రుణాలు ఇచ్చామని తెలిపారు. గతంలో తీసుకున్న వారందరూ రుణాలు చెల్లించి మరలా రుణం పొందారని పేర్కొన్నారు. 15.31





లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఎవరి మీద ఆధారపడకుండా వడ్డీలు, చక్రవడ్డీలు కట్టాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం నుండే సాయం అందిస్తున్నామని వివరించారు. రుణానికి వడ్డీకట్టే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుందని పేర్కొన్నారు. పాదయాత్ర సమయంలో వారి సమస్యలు గుర్తించానని, ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని వివరించారు. ఆరు విడతల్లో ఇప్పటి వరకూ రూ.2,406 కోట్లు ఇచ్చామని వివరించారు రుణాలు అందుకున్న వారిలో 8.74 లక్షలమంది రుణాలు పూర్తిగా చెల్లించి బ్యాంకర్లతోనూ బేష్ అనిపించుకున్నారని పేర్కొన్నారు. రుణాలు పొందిన వారిలో 80 శాతం మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల వర్గాలకు చెందినవారే ఉన్నారని తెలిపారు. వీరందరికీ అన్ని విడతల్లోనూ వడ్డీ రూ.63.65 కోట్లు చెల్లించామని వివరించారు. మిగిలిన వారిలోనూ ఎక్కువమందికి అవగాహన కల్పించి రుణం తీసుకునేలా చూడాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రుణాలు పొందిన వారి జీవన ప్రమాణాలు మారాలన్నారు. మంత్రులు బూడి ముత్యాలనాయుడు, ఆదిమూలపు సురేష్, బత్స సత్యనారాయణ మాట్లాడారు. సిఎస్ జవహర్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, అజరుజైన్, ఎస్ఎల్‌బిసి కన్వీనర్ నవనీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో టాప్ 10 నగరాల్లో ఏపీ..

## కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ సర్వేలో వెల్లడి



అమరావతి, : దేశం మొత్తం మీద నివాసానికి సౌకర్యవంతంగా ఉండే పట్టణాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు నగరాలు టాప్-10లో నిలిచాయి. గుంటూరు ఆరో స్థానం, విజయవాడ ఎనమిదో స్థానం, విశాఖపట్నం తొమ్మిదో స్థానంలో నిలిచాయి. కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాలశాఖ ఇటీవలే సిటిజన్ పర్సెప్షన్ సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా పట్టణ ప్రజల అభిప్రాయాలను ఈ సర్వేద్వారా సేకరించారు. గుంటూరు నుంచి 3,32,620 మంది సర్వేలో పాల్గొన్నారు. 5 లక్షల నుంచి 10 లక్షల జనాభా కలిగిన నగరాల కేటగిరీలో జాతీయస్థాయిలో 6వ ర్యాంకు ఈ నగరానికి లభించింది. విజయవాడ నుంచి 3.32 లక్షల మంది, విశాఖపట్నం నుంచి 2.88 లక్షల మంది సర్వేలో తమ అభిప్రాయాలను తెలియజేశారు.గుంటూరు నుంచి 51.37 శాతం మంది ప్రజలు సర్వేలో పాల్గొనడం కూడా ఈ నగరానికి కలిసివచ్చి ఆరో ర్యాంకు సాధించింది. విజయవాడ నుంచి 32.12 శాతం, విశాఖపట్నం నుంచి 16.72 శాతం చొప్పున ప్రజలు సర్వేలో భాగమయ్యారు. ఈ ర్యాంకుల్లో మహారాష్ట్రలోని థానే, కర్ణాటకలోని బెంగళూరు, మధ్యప్రదేశ్ లోని భోపాల్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. అటు- పింప్రి చించ్వాడ్, మిరా, నవీ ముంబై, కల్యాన్ డోంబివాలి టాప్ 10లో నిలిచిన ఇతర పట్టణాలు. గుంటూరు మెరుగైన ర్యాంకును సాధించేందుకు అక్కడి మున్సిపల్ అధికార యంత్రాంగం ముందు నుంచి ప్రత్యేక చర్యలు చేపట్టింది.ప్రజల్లో సర్వే పట్ల అవగాహన కల్పించి ఎక్కువ మంది పాల్గొనేలా చేయడంతో పాటు గుంటూరు మెరుగైన స్థానంలో నిలిస్తే అభివృద్ధికి నిధులు వస్తాయనే ప్రణాళికతో అధికారులు వ్యవహరించారు. ఈ ర్యాంకులు సాధించడంపై మూడు నగరాలకు చెందిన అధికారులను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఇతర ఉన్నతాధికారులు అభినందించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం సాధించిన మరో ఘనవిజయంగా దీన్ని అభివర్ణించారు.



## సిపిఐ నేత హత్య కేసు : నిందితులపై అభియోగాలు నమోదు

ముంబయి : సిపిఐ నేత గోవింద్ పన్సారే హత్య కేసులో ప్రమేయం ఉన్న 10 మంది నిందితులపై బుధవారం మహారాష్ట్ర కొల్హాపూర్‌లోని ప్రత్యేక కోర్టు అభియోగాలు మోపింది. పన్సారే హత్య జరిగిన ఎనిమిదేళ్ల అనంతరం ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. నిందితులు సమీర్ గైక్వాడ్, వీరేంద్ర సింగ్ త్వాడే, అమోల్ కాలే, వాసుదేవ్ సూర్యవంశి, భరత్ కురానె, అమిత్ దేగ్వేకర్, శరద్ కలాస్కర్, సచిన్ అందూరే, అమిత్ బడ్డీ, గణేష్ మిస్కిన్‌లపై ఉగ్రవాద నిరోధక బృందం ప్రత్యేక జడ్జి ఎస్ ఎన్. తంబే అభియోగాలు నమోదుచేశారు. ఐపిసి సెక్షన్ 302 (హత్య), 307 (హత్యకు యత్నించడం), 120-బి (నేరపూరిత కుట్ర) లతో పాటు ఆయుధాలు అక్రమంగా కలిగి ఉండటం, వినియోగించడం వంటి ఆయుధాల చట్ట కింద కూడా అభియోగాలు నమోదు చేసినట్లు ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది శివాజీరావు రాణె తెలిపారు.

## తమిళనాడు గవర్నర్ తీరుని ఎండగట్టిన ఆంగ్ల పత్రికలు



న్యూఢిల్లీ : తమిళనాడు గవర్నర్ టిఎన్. రవి వ్యవహరించిన తీరును బుధవారం పలు ఆంగ్ల పత్రికలు ఖండించాయి. గవర్నర్ వ్యవహరించిన తీరును తమ సంపాదకీయాల్లో ఎండగట్టాయి. రాజ్యాంగ బాధ్యతలను నిర్వహించాల్సిన గవర్నర్ ఆ పని చేయకుండా స్టాలిన్ ప్రభుత్వంపై పెత్తనం చలాయించేందుకు ప్రయత్నిస్తుండటం వివాదానికి దారితీస్తోంది. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో తమిళనాడు గవర్నరు ఆర్ఎస్ రవి ప్రారంభ ప్రసంగంలో కొన్ని భాగాలు మినహాయించడం, ముఖ్యమంత్రి స్టాలిన్ వాటిని గుర్తు చేయడంతో శాసనసభ నుంచి వాకౌట్ చేయడంతో గవర్నర్ల వ్యవస్థ తీరుపై దేశవ్యాప్తంగా చర్చ లేవనెత్తింది.హిందూ, డెక్కన్ హెరాల్డ్, టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లు ముక్త కంఠంతో గవర్నర్ వ్యవహరించిన తీరును ఎండగట్టాయి. గవర్నర్ ఆర్ఎన్ రవి తన అధికారాలను అధిగమించి, తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని 'డెక్కన్ హెరాల్డ్' పేర్కొంది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సెషన్‌లో సాంప్రదాయ ప్రసంగంలో గవర్నర్ కొన్నిపేరాలను చదవకుండా వదిలివేయడం మాత్రమే కాకుండా దానిలో సొంత పదాలను చేర్చారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఒరిజినల్ ప్రసంగాన్ని మాత్రమే రికార్డు చేయాలని అసెంబ్లీ తీర్మానం చేయడంతో గవర్నర్ సభ నుండి వాకౌట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలు, విధానాలను వివరించే ప్రసంగాన్ని తగ్గించే, అదనంగా జోడించే అధికారం గవర్నర్‌కు లేదని పేర్కొంది. నిబంధనల్లో ఈ విషయం స్పష్టంగా ఉన్నప్పటికీ... గవర్నర్ చర్య ఆమోదయోగ్యం కానిదని, ఉల్లంఘన కింద వస్తుందని స్పష్టం చేసింది. గవర్నర్ సభ నుండి వాకౌట్ చేయడానికి ఎలాంటి కారణం లేదని 'ది హిందూ' పత్రిక పేర్కొంది. గవర్నర్ తన బాధ్యతల గురించి సమగ్రంగా తెలుసుకోవాల్సి వుందని, కార్పొరేట్ ఆధిపత్యాన్ని వదులుకోవాల్సి వుందని 'ది హిందూ' తన సంపాదకీయంలో స్పష్టం చేసింది. తమిళనాడు గవర్నర్ ప్రవర్తన రాజ్యాంగ విలువల ఉల్లంఘనగా టైమ్స్ ఆఫ్ ఇండియా విమర్శించింది. గవర్నర్ ప్రవర్తన రాజ్యాంగ విలువలను దెబ్బతీసిందని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వ్యాఖ్యానించింది.

# విశాఖ చేరుకున్న 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలు




విశాఖపట్నం : 'వందేభారత్ ఎక్స్‌ప్రెస్' రైలు తొలిసారిగా విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా బుధవారం రైల్వే స్టేషన్‌కు ఈ రైలును విశాఖకు తీసుకువచ్చారు. ఈ రైలు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని, 9.30గంటల్లోనే విశాఖ నుంచి సికింద్రాబాద్ చేరుకుంటుందని రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ సురేష్ తెలిపారు. అందువల్లే వందే భారత్ రైలుకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. విశాఖ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలును నిర్వహణ పర్యవేక్షణ నిమిత్తం న్యూ కోచింగ్ కాంప్లెక్స్‌కు పంపించారు.

## బీజాపూర్‌లో అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్.. పలువురు మావోయిస్టులు మృతి



హైదరాబాద్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన వారిని నిర్ధారించినే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో హిడ్మా ఉన్నట్లు సమాచారం. హిడ్మా ఉన్నాడనే సమాచారంతోనే సీఆర్పీఎఫ్ దళాలు కూంబింగ్ చేపట్టాయి. కూంబింగ్ సమయంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి.

# సుప్రీంకోర్టు ముద్ర వేస్తేనే చట్టమవుతుందా?: ఉపరాష్ట్రపతి ధన్‌కర్ వ్యాఖ్య



ఢిల్లీ: పార్లమెంట్ పనుల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంట్ చేసే చట్టాలపై సుప్రీంకోర్టు ముద్ర వేస్తేనే చట్టంగా తయారవుతుందా? అని ప్రశ్నించారు. ఇలాంటప్పుడు పార్లమెంట్ చట్టాలు చేయడం ఎందుకన్నారు. బుధవారం జైపూర్‌లో 83 వ అసెంబ్లీ స్పీకర్ల జాతీయ సదస్సు ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్, రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ సీపీ జోషి తదితరులు హాజరయ్యారు.ఈ సమావేశాలు రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సదస్సులో మాట్లాడిన ఓం బిర్లా, అశోక్ గెహ్లోట్ కూడా కోర్టుల జోక్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.'పార్లమెంట్ చట్టాలు చేస్తుంది. వాటిని సుప్రీంకోర్టు రద్దు చేస్తుంది. పార్లమెంటు చేసిన చట్టం కోర్టు ఆమోదం పొందినప్పుడే చట్టం అవుతుందా? 1973 లో తప్పుడు సంప్రదాయం మొదలైంది. కేశవానంద భారతి కేసులో పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించగలదు. కానీ దాని ప్రాథమిక నిర్మాణాన్ని కాదని సుప్రీంకోర్టు చెప్పింది. ఈ తీర్పుతో తాను ఏకీభవించడంలేదు. రాజ్యాంగంలో మార్పులు చేసే అధికారం పార్లమెంట్‌కు ఉన్నది. పార్లమెంట్ తన నిర్ణయాన్ని ఇతర సంస్థల ద్వారా సమీక్షించేందుకు అనుమతించవచ్చా?' అని ప్రశ్నించారు. పార్లమెంట్ చేసిన ఏ చట్టాన్నయినా ఏ సంస్థ అయినా ఏ కారణంతో చెల్లుబాటయ్యేలా చేస్తే అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, అలాంటి సందర్భాల్లో మనది ప్రజాస్వామ్య దేశం అని చెప్పడం కష్టంగా ఉంటుదని ధన్‌ఖర్ వ్యాఖ్యానించారు.న్యాయవ్యవస్థ కూడా డెకోరమ్‌ను పాటించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచించారు. తమకు ఇచ్చిన రాజ్యాంగ అధికారాన్ని ఉపయోగించుకోవాలని న్యాయవ్యవస్థ భావిస్తున్నాదని, అదే సమయంలో మీ అధికారాలను సమతులం చేసుకోండన్నారు. ఇదే మన చట్టసభల స్పీకర్లకు కావాల్సిందని చెప్పారు. కొన్నిసార్లు న్యాయవ్యవస్థతో విబేధాలు వస్తున్నాయని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ అన్నారు. న్యాయవ్యవస్థ మా పనిలో జోక్యం చేసుకుంటున్నదని విచారం వ్యక్తం చేసిన ఆయన.. ఇందిరాగాంధీ రద్దు చేసిన ప్రైవీ పర్సులను తర్వాత న్యాయవ్యవస్థ కూడా రద్దు చేసిన విషయం గుర్తుచేశారు. ఆ తర్వాత కాలంలో జాతీయీకరణ నుంచి అన్ని నిర్ణయాలకు అనుకూలంగా తీర్పులు వచ్చాయని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# చిరు వ్యాపారులకు జగనన్న తోడు పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

పల్నాడు జిల్లా నరసరావుపేట జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి.) చిరు వ్యాపారులకు జగనన్న తోడు పథకం ఎంతగానో ఊత మిస్తుందని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. జగనన్న తోడు ఆరో విడత కార్యక్రమం కింద జిల్లాలో 13,213 మంది చిరు వ్యాపారులకు 1,32,13,000, రూపాయలు , గతంలో రుణాలు తీసుకొని బ్యాంకులకు సక్రమంగా చెల్లించిన వారికి వడ్డీ రియంబర్స్ మెంట్ కింద 25,313 మందికి 60 లక్షల 87 వేల రూపాయలు వడ్డీ రియంబర్స్ మెంటు క్రింద చిరు వ్యాపారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులు, సాంప్రదాయ వృత్తిదారులకు 6 వ విడతలో భాగంగా రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ మరియు గతంలో రుణాలు పొందిన వారి బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేశారు. ఈ కార్యక్రమంలలో ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 3.95 లక్షల మంది చిరు వ్యాపారులకు మంచి జరిగేలా.. ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. రాష్ట్రంలో



చిరువ్యాపారాలు చేసుకుంటున్న మరో 3.95 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు మంచి చేస్తూ వాళ్లందరి చిరు వ్యాపారాలకు తోడుగా ఉంటూ.. రూ.10 వేలు వడ్డీ లేకుండా రుణాలిచ్చే కార్యక్రమం చేస్తున్నాం. ఈ 3.95 లక్షల మందిలో 3.67లక్షల మంది సకాలంలో రుణాలు చెల్లించి, మరలా రెండోసారి రుణాలు తీసుకుంటున్నారన్నారు. వీరు కాక మరలా కొత్తగా 28 వేల మందికి ఇవాళ రుణాలు ఇస్తూ కొత్తగా ఈ పథకంలో తీసుకొచ్చామన్నారు. మొత్తం మీద జగనన్న తోడు కార్యక్రమం ద్వారా 3.95 లక్షల మందిని కలుపుకుంటే దాదాపుగా 15.31 లక్షల చిరు వ్యాపారుల కుటుంబాలకు మంచి చేసే కార్యక్రమం రాష్ట్రంలో జరుగుతుందన్నారు. వీరికి మంచి చేసేందుకు వ్యాపారాలు కోసం ఏ ఒక్కరి మీదా ఆధారపడాల్సిన అవసరం లేకుండా, వడ్డీలు, చక్రవడ్డీలు కట్టాల్సిన అవసరం లేకుండా రూ.10వేలు అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకున్నామన్నారు. స్వయం ఉపాధితో సమాజ వేలు జరుగుతుదన్నారు. ప్రభుత్వ గ్యారంటీతో రూ.10వేలు రుణ సహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో చిరు వ్యాపారుల బాధలు, కష్టాలు నా కళ్లతో చూశానన్నారు. ప్రతి చోటా ప్రతి జిల్లాలోనూ, ప్రతి నియోజకవర్గంలోనూ ఇవన్నీ సాధారణంగా కనిపించే విషయాలన్నారు. ఇటువంటి చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునే వాళ్లకు పెట్టుబడి చాలా కష్టంగా మారుతున్న పరిస్థితిని గమనించానని తెలిపారు. రూ.1000 అప్పు కావాలంటే ముందే రూ.100 తీసుకుని కేవలం రూ.900 చేతిలో పెట్టి , నెల నాటికి మళ్లీ ఆ డబ్బులు కట్టించుకుంటూ, తిరిగి ఈ చిరువ్యాపారులతోనే వ్యాపారం చేసే అధ్వాన్నమైన పరిస్థితుల్లో సమాజం ఉందన్నారు. అలాంటి సమాజంలో మార్పులు తీసుకొచ్చి, వాళ్ల బాధలకు, ఆ రోజు నేను చూసిన వాళ్ల కష్టాలకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలన్న తపన, తాపత్రయంతో ఈ జగనన్న తోడు పథకం తీసుకువచ్చామన్నారు. వడ్డీ భారం ప్రభుత్వమే భరిస్తూ వస్తుందన్నారు. 3.95 లక్షల మంది చిరువ్యాపారాలకు, సాంప్రదాయ చేతివృత్తుల మీద ఆధారపడి బ్రతికే వారికి రూ.10 వేలు చొప్పున రూ.395 కోట్లు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఇది కాక గత 6 నెలలకు సంబంధించి రూ.15.17 కోట్ల వడ్డీని వారు కట్టింది తిరిగి రీయింబర్స్ మెంట్ కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.395 కోట్ల రుణంతో కలుపుకుంటే ఇప్పటివరకు 15,31,347 మంది చిరువ్యాపారులుకు అందించిన వడ్డీ లేని రుణం. రూ.2,406 కోట్లుగా పేర్కొన్నారు. వీరిలో ఇప్పటికే ఏడాది సైకిల్ అంటే ఒకసారి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని, బ్యాంకులకు కట్టి మరలా రెండోసారి రుణాలు పొందిన వారు 8,74,745 లక్షల మంది ఉన్నారు. ఒక సైకిల్ ప్రారంభమైందన్నారు. 15.31 లక్షల మందిలో 8.74 లక్షల మంది సైకిల్ పూర్తి చేసుకుని బ్యాంకులతో భేష్ అనిపించుకుని మరలా రుణాలు పొందారన్నారు. ఈ కార్య క్రమం లో రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ లు జగనన్న తోడు కార్యక్రమం లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడి బాలు నాయక్, డి ,డి,ఓ మహాలక్ష్మి, డి.పి.ఎం.లు హనుమా నాయక్, శ్రీ లక్ష్మీ,సంతోషమ్మ, చిరు వ్యాపారులు, పాల్గొన్నారు.

లబ్ధిదారుల అభిప్రాయాలు :

రాజు పాలెం మండలం, గణపవరం గ్రామం కు చెందిన మర్రి అరుణ : గతంలో తమను ఎవ్వరూ ఆదుకోలేదని ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన ''జగనన్న తోడు'' కార్యక్రమం ఎంతగానో ఆదుకుందని అన్నారు. తొలిసారిగా ప్రభుత్వ సహకారంతో మా కుటుంబాన్ని ఆదుకున్నందుకు ఎప్పటికి రుణపడి ఉంటాను అన్నారు. మన ముఖ్య మంత్రి ఎప్పటికి కావాలని కోరుకుంటున్నాను అన్నారు.

నరసరావు పేట మండలం, లింగంగుంట్ల గ్రామం కు చెందిన పసుపులేటి సుభాషిణి : సత్తెనపల్లి నుంచి 8 ఏళ్ల క్రితం బతుకు తెరువు కోసం నరసరావుపేట కు వచ్చాం. నా భర్త కరెంట్ పని చేస్తారు. నాకు ఇద్దరు అమ్మాయిలు గత రెండు సార్లు నాకు జగనన్న తోడు కింద వడ్డీ లేని రుణం వచ్చింది. ఇద్దరి పిల్లలను చదివించుకుంటూ ఉపాధి పొందుతున్నాను. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాము. తీసుకున్న రుణం కి వడ్డీకుడా తీసుకున్నాను. మనసు పూర్తిగా ఇటువంటి ముఖ్య మంత్రి కావాలని అందరూ కోరుకుంటారు.

## వయోవృద్ధుల సంక్షేమం పై న్యాయ విజ్ఞాన సదస్సు



రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి: బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం నందు వయోవృద్ధుల సంక్షేమం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి ప్రత్యూష కుమారి మాట్లాడుతూ చట్టపరంగా వయోవృద్ధి పౌరులకు గల హక్కుల గురించి తెలియజేశారు. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల భరణం మరియు పోషణ చట్టం, 2007 గురించి వివరించారు. వయసు పైబడిన తల్లిదండ్రులను విడిచిపెట్టినా, వారిని మానసికంగా వేధించినా, వారిని కొట్టినా, బెదిరించినా చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ విధంగా వృద్ధులపై నేరాలు జరిగితే స్వయంగా కానీ, వృద్ధుల సంక్షేమ సంస్థల ద్వారా కానీ న్యాయ సంస్థలకు, పోలీసు వారికి కానీ ఫిర్యాదు చేయాల్సిందిగా వృద్ధులని కోరారు. మన చుట్టూ పక్కల ఎవరైనా నిరాశ్రయులైన వృద్ధులు. కనిపించినా, వృద్ధులపై అన్యాయాలను తెలియజేయాలన్నా వయోవృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్యానల్ లాయర్ శ్రీ.డి.వెంకటేశ్వర రావు తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల భరణం మరియు పోషణ చట్టం, 2007 గురించి తెలిపారు. వయోవృద్ధులు ఆర్ డీ ఓ కార్యాలయాన్ని సంప్రదించడం ద్వారా ఈ చట్టం ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి వృద్ధులకు గుర్తింపు కార్డులు, చేతి కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, తూర్పు గోదావరి జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ డి.జే.జే. పురుషోత్తం, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ సంజీవ రావు, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు జి.వి.వి. నరసింహ రావు, ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు అశోక్ కుమార్ జైన, ఎక్స్-సర్వీస్మాన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంధం ప్రసాద్, పారా లీగల్ వాలంటీర్ జి.ఎస్.వి.ఎస్.ఎస్. వర ప్రసాద్, ఉభయ గోదావరి జిల్లాల ఎల్డర్ లైన్ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ శ్రీమతి. పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల అధికారిగా నియమితులైన వైవి కోటేశ్వరరావు



విజయవాడ, ప్రజాపాలన : జనవరి 11 విజయవాడ సత్యనారాయణపురంలోని శ్రీ శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంక్ పాలకవర్గానికి ఎన్నికలు జనవరి 22న స్థానిక ప్రశాంతి మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు నందు జరుగుతాయని ఎన్నికల అధికారిగా నియమితులైన వైవి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపాడు. యన్.టి.ఆర్, జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధారిటీ ఉత్తరువుల మేరకు ది.11-1-2023 న పారం ఒకటి ఎన్నికల నోటీసు విడుదల చేశారు. 13-1-2023 న ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 4గం. వరకు అర్హులైన బ్యాంకు సభ్యుల నుంచి నామినేషన్లను బ్యాంకు కార్యాలయంలో స్వీకరిస్తారు. స్వీకరించిన నామినేషను 14-1-2023న ఉదయం 10 గం.ల నుంచి పరిశీలిస్తారు. నామినేషన్ ఉపసంహరణ 15-1-2023 సాయంత్రం 5 గం.ల వరకు అనుమతిస్తారు. పోటీ ఉన్నట్లయితే 22-1-2023 ఎన్నికలు స్థానిక ప్రశాంతి మునిసిపల్ ఎలిమెంటర్ స్కూలు నందు ఉదయం 7 గం.ల నుంచి మధ్యాహ్నం 2 గం.ల వరకు జరుగుతాయని, ఎన్నికల ఫలితాలు అదే రోజు ఓట్ల లెక్కింపు అంనంతరం ప్రకరిస్తామని ఎన్నికల అధికారి చెలియచేసాడు. పోటీ లేనట్లయితే ఎన్నికల ఫలితాలను 15-1- 2023న నామినేషల్లి ఉపసంహరణ అనంతరం ప్రకటిస్తారు. అర్హులైన ఓటర్ల జాబితా బ్యాంకు నోటిసు బోర్డు నందు ప్రచురించామని, కావలసిన వారు బ్యాంకు పని వేళలలో చూసుకోవచ్చని, ఇతర వివరాలకు తనను కానీ బ్యాంకు సి.ఇ.ఓ.ను కానీ బ్యాంకు పనివేళలలో సంప్రదించవచ్చని తెలిపారు. ఎన్నికైన పాలకవర్గు అయిదు సంవత్సరాలపాటు అధికారంలో ఉంటుందని ఎన్నీళలు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల 1964 చట్టాన్ని అనుసరించి జరుగుతాయని వై. వి. కోటేశ్వరరావు ఎన్నికల అధికారి తెలిపారు.

## సంతగుడిపాడు గ్రామంలో వైద్య బృందం పర్యటన



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(జనవరి11): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలంలో సంతగుడిపాడు గ్రామంలో బుధవారం వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వైద్య బృందం పర్యటించింది. ఆ గ్రామంలో డెంగ్యూ కేసు ఉన్న ఇంటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బి. మురళీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఇంటిని,ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మురికి కాలువలో మురుగు నీరు నిల్వ ఉండకుండా పారే విధంగా చేయాలని అన్నారు.నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా డెంగ్యూ వ్యాధి సోకిన రోగి ఇంటి పరిసరాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. గ్రామంలో ఇంటింటి సర్వే చేయటం జరిగింది.గ్రామంలో గల మురుగు కాల్వల్లో దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్, ఎస్.వి.ఓ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్ వైజర్ అబ్దుల్ రహమాన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.- వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు

వేటపాలెం, జనవరి 11, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమని, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు.వేటపాలెం మండలం, అక్కాయపాలెం పంచాయితీ, అక్కాయపాలెం సచివాలయం పరిధిలో రామాపురంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో పాల్గొని, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం



ప్రజలతో మమే కమై, జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారు లకు చేరినాయా?, లేదా?, అని ప్రజల తో మమేకమై, వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని, వైసిపి ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్, గడప గడప కు తిరుగుతూ, అడిగి తెలుసు కు న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు. తొలుత వైసిపి ఇన్చార్జి వెంకటేష్ బాబుకు, పూలు చల్లుతూ, ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వేటపాలెం ఎంపీడీఓ శర్మ, పంచాయతీ రాజ్ సెక్రెటరీ హరిబాబు, ఏపీఎం శ్రీనివాసరావు, అక్కాయ పాలెం నాయకులు ఆవుల వెంకటేష్(కొండలు), జంగిలి రాముడు, దొనంపూడి తిమోతి, పల్లం సురేష్, కర్ర వెంకటేశ్వర్లు, కనగంటి బుజ్జమ్మ, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్ బి కె ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, ఆర్ బి కె ఛైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, కీర్తి వెంకటరావు, మహిమూద్, యాతం మేరీ బాబు, బండికళ్ళ నరేష్, కట్టా గంగయ్య, పులి వెంకటేశ్వర్లు, బక్కా శివప్రసాద్ రెడ్డి, ఎరిపిల్లి రమ ణ, మచ్చా సువార్త, అక్కల శ్రీనివాసరెడ్డి, గడ్డం శ్రీను, పృథ్వి ధనుంజయ, అసోది అంకాళ రెడ్డి,చావలి వాసుదేవ్, బొడ్డు సుబ్బారావు,యాతం క్రాంతి, షేక్ మస్తాన్, వాసిమళ్ల బ్రదర్స్, కత్తుల దుర్గారావు, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మెప్మా సిబ్బంది, జగనన్న అభిమానులు, కరణం అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో మృణాల్ ఠాకూర్ తో జనవరి 14 ,15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు

గుంటూరు, ప్రజాపాలన జనవరి10: 2023 2022 ఏడాదిలో అద్భుతమైన సీరియల్స్ , సూపర్ హిట్ కార్యక్రమాలు మరియు సినిమాలతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది జీ తెలుగు . అంతేకాకుండా పండుగల సమయంలో ప్రత్యేక కార్యక్రమాలతో కూడా ఆకట్టుకుంది. ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందించబోతోంది . ఇందులో భాగంగా జనవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుంది . టీవీ స్టార్స్తో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి , శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారు . ఇక రెండో భాగం జనవరి 15 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుంది . సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయి.అంతా సరదా ఆటపాటలు మాత్రమే కాకుండా యాంకర్ ప్రదీప్ పూనకాలు లోడింగ్ పాట ఎంటర్టైన్మెంట్ను మరో లెవల్కు తీసుకువెళుంది . మొత్తంగా , జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదు.

## రోడ్డు భద్రతా ప్రచార సామగ్రిని ప్రారంభించిన యన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు..





విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా ప్రారంభమైన రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని విజయవాడ కలెక్టర్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర కమిటీ తయారు చేసిన ప్రచార సామాగ్రి కరపత్రాలు, స్టిక్కర్లు, బ్యానర్లు, ని యన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత పై యన్. జి. ఓ సంస్థలు విస్తృతంగా ప్రచారం చేయాలి అని రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ అవసరం ఉందని, ముఖ్యంగా యన్. జి. ఓ సంస్థలు కి మొదటి ప్రాధాన్యత నిచ్చి ప్రచారం చేయాలని కోరారు.ఈ సందర్భంగా యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఒక మహిళ చే నిర్వహించే"రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ" గత తొమ్మిది సంవత్సరాలు గా ఈ కార్యక్రమాలు స్వచ్ఛంద ముగా నిర్వహించుచున్నాము అని మాకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కజిల్లా లో రీజినల్ వర్కింగ్ కమిటీలు ఉన్నాయి అని పేర్కొన్నారు.యన్. టి. ఆర్. జిల్లా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ అధ్యక్షులు బేతు రామమోహరావు మాట్లాడుతూ మా యన్. జి ఓ తరుపున విస్తృతంగా రహదారి భద్రత పై ప్రజల్లో అవగాహన కలిపిస్తున్నాం అని తెలిపారు. ఈ రోడ్డు సేఫ్టీ వీక్ ప్రచార సామాగ్రి ప్రారంభోత్సవం లో యన్. జి. ఓ రాష్ట్ర కమిటీ. రాష్ట్ర సలహా దారు పి. లక్ష్మీ భీమేష్,, మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర రావు, సాంబశివరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'స్ఫూర్థి 'పథకం గడువును పొడిగించండి



గుంటూరు. జనవరి 11.( ప్రజా పాలన ప్రతినిధి )దేశంలో సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధి అందించే (స్ఫూర్థి)పథకం గడువును పొడిగించాలని, దీని ద్వారా లక్షలాది మంది కళాకారులు లబ్ధి పొందనున్నారని కేంద్ర మంత్రి నారాయన్ తాతు రానే కు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు లేఖ ద్వారా అభ్యర్థించారు. వస్త్రాలు, హస్తకళలు, వెదురు, వ్యవసాయ-ప్రాసెసింగ్, ఖాదీ, కాయిర్ మొదలైన రంగాలు దీని నుండి ఎంతో ప్రయోజనం పొందాయని పేర్కొన్నారు. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్లోని దాదాపు అన్ని జిల్లాలను కవర్ చేస్తూ.. 16 క్లస్టర్లు ఆమోదించబడి.. చిత్తూరు, గుంటూరు, విశాఖపట్నం, తూర్పుగోదావరి, విజయనగరంలో ఆరు క్లస్టర్లు పని చేస్తున్నాయని తెలిపారు.కృష్ణా, తూర్పుగోదావరి, చిత్తూరు, విజయనగరం, గుంటూరు, విశాఖపట్నం, బాపట్ల, కడపలో మిగిలిన క్లస్టర్లు ఇంకా అమలు దశలోనే ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఈ పథకం గడువు నవంబర్ 2022లో ముగిసినందున.. అమలులో ఉన్న క్లస్టర్లలోని కళాకారులు దీన్ని కొనసాగిస్తారా లేదా అన్న ఆందోళన చెందుతున్నారని.... ఈ పథకాన్ని కొనసాగించేందుకు మంత్రివర్గం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వివరించారు.ముఖ్యంగా గుంటూరు, బాపట్ల, ఇతర జిల్లాల కళాకారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. దాదాపు 10,000 మంది హస్తకళాకారులు క్లస్టర్ల ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారని, కానీ అవి అమలు కోసం పెండింగ్లోనే ఉన్నాయని వెల్లడించారు. వీటి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలలో ఆమోదించబడిన అన్ని క్లస్టర్లు పనిచేసే తేదీ వరకు స్ఫూర్థి పథకాన్ని పొడిగించడాన్ని పరిశీలించి, కళాకారులకు మేలు చేయాలని కేంద్ర మంత్రికి ఎంపీ విన్నవించారు.

## పేరాల హైస్కూల్ లో సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి వేడుకలు



చీరాల, జనవరి 11, ప్రజాపాలన : పేరాల హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను, సంస్కృతి, సాంప్ర దాయాలను ప్రతిబిం బించేలా, సాంప్రదాయ బద్ధంగా,అత్యంత ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రాభరణాలు, రంగవల్లులు, గాలిపటాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. పిల్లలకు పండుగ విశిష్టతపై, అవగాహన కల్పించేందుకే, ముందస్తు వేడుకలు నిర్వ హించినట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ తెలిపారు. అనం తరం సాంస్కృతిక కార్యక్రమా లలో విజేతలకు బహుమతు లు అందజేశారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, కుమార్, అమరా వెంకటేశ్వరరావు, శివ ప్రసాద్, వెలుగొండారెడ్డి, పవని.భాను చంద్ర మూర్తి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడంకోసం పలు చర్యలు చేపట్టిన ఎస్సై వెంకటరమణ



దుర్గి ప్రజాపాలన ప్రతినిధి: ట్రాఫిక్ ను కంట్రోల్ చే యడం కోసం ఎస్సై టి. వెంకటరమణ పలు చ ర్యలను చేపట్టారు.మండల కేంద్ర మైన దుర్గిలో ప్రయాణికులరాకపోకలకు,వాహనదారులకు ఏలాంటి అంతరాయం కలగకుం డానాయకులు మరి యు గ్రామపెద్దల సహ కారంతో స్థానిక ఎస్సై టి.వెంకటరమణ విశా లమైన ప్రదేశంగాచేయ డానికి అభివృద్ధి పను లు ముమ్మరంగా చేప ట్టారు. మాచర్ల ఎమ్మె ల్యే ,ప్రభుత్వ విఫ్. ప ల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూచన లమేరకు రోడ్ల కు ఇరు వైపులా ఉన్న చెట్లను తొలగించడం చిరువ్యా పారులచిల్లర బండ్లను లోపల ప్రక్కకు జరిపిం చడం పైగ్రామ ప్రజలు ప్రయాణికులు ఆనం దం భరితులై సంతో షాన్ని వ్యక్తం చేస్తున్నా రు ఎవరూ ఇంతవ రకు చేయలేని పనిని ధైర్యశాలి ఈ ఎస్సై వెం కటరమణ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రజలు నాయకు లు ఆయననుఅభినం దిస్తూ హర్షిస్తున్నారు. ఇదొక సాహసమైన పని.ఆత్మ విశ్వాసం గుండె ధైర్యం తో ముం దుకు సాగడం వెనుక నాయకుల హస్తం , సహకార మేఎంతో వుందని ప్రజలు అను కోవడం గమ నార్హంఏ దీఏమైనా ఎవరు ఏమ నుకున్నా ట్రాఫిక్ కంట్రో ల్ చేయ డం లో ఎస్సై వెంకటరమణ పూర్తిగా నిమగ్న మయ్యారని , నిర్ణయం మంచి దే అని ప్రజలు అనుకో వడం ముదావహం.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



సత్తెనపల్లి:ప్రజా పాలనపట్టణంలోని 24 వ వార్డులో అంకమ్మ తల్లి చెట్టు వద్ద వడ్డే ఓబన్న 216 వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు శ్రీ లిఅంబటి రాంబాబులి గారు పాల్గొని ముందుగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన లిక్యాలెండర్లనులి మంత్రి అంబటి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్తులు సంఘటితంగా కార్యక్రమాలు చేసుకోవడం స్ఫూర్తివంతమన్నారు. ఓబన్న విగ్రహావిష్కరణకు మీ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి వడ్డెర కులస్తులకు తినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, సత్తెనపల్లి పట్టణ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వరప్రసాదరావువడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామస్వామి, , రాజుపాలెం ఎంపిటిసి సాంబశివరావు, న్యాయవాది చెంబేటి శివరామకృష్ణ, చల్లా పుల్లారావు, ఇర్లా నాగరాజు, పల్లపు అంకమ్మ రావు, చల్లా ఆంజనేయులు, ఒంటిపులి వెంకటేశ్వర్లు, మల్లెల పాపారావు, చల్లా శ్రీనివాసరావు తదితరులున్నారు.

## తిరుపతి మ్యూజియంను కాపాడండి



తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా టిటిడి ఆధ్వర్యంలో ఉన్న మ్యూజియంను మూసివేశారు. అక్కడి వస్తువులను తిరుమల మ్యూజియంకు తరలిస్తున్నా రు. తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం తిరుపతికి వచ్చిన భక్తులు శ్రీ గోవిందరాజస్వామి దర్శనం చేసుకుంటారు. గమ్యస్థానాలకు వెళ్ళే భక్తులు రైలుకు బయలుదేరుటకు ఉన్న ఖాళీ సమయంలో ఈ మ్యూజియం సందర్శించేవారు. ఇకపై ఈ అవకాశం ఉండదు.తిరుపతి మ్యూజియంలో అతి పురాతనమైన వస్తువులు ఉన్నాయి ఎందుకు తరలిస్తున్నారు అర్థం కావడం లేదు.

## నియమాలు పాటిస్తే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు: డి.జి.యం రాజారావు



కంచికచర్ల జనవరి 11 ప్రజాపాలన ప్రతినిధి రహదారి భద్రత నియమాలు పాటిస్తే ప్రజలు ప్రమాదాలకు దూ రంగా ఉండవచ్చని స్వర్ణ టోల్ ప్లాజా డి.జి.యం రా జారావు అన్నారు మండల పరిధిలోని కీసర స్వర్ణ టో ల్ ప్లాజా 33వ భద్రత వార్షికోత్సవంలో భాగంగా ప్లా జా ఆవరణంలో బుధవారం వాహనాల ప్రమాదాల ని వారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు ఈ సందర్భంగా డి.జి.యం రాజారావు మా ట్లాడుతూ వాహన చోటుకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని సీటు బెల్టులు విని యోగించాలని వీటి వినియోగంపై నియమాలు పాటి స్తే ప్రమాదాలకు దూరంగా ఉ ండవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో కంటెన్జెన్సీ నాగభూషణం, ఈశ్వర్ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది సూ పర్వైజర్ ఉమామహేశ్వరరావు, ప్లాజా సిబ్బంది తది తరులు పాల్గొన్నారు

## విలేకరులకు ఇన్సూరెన్స్ బాండ్లు అందచేసిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జివి ఆంజనేయులు...



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 11 (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో నరసరావుపేట విలేకరుల కు ఇన్సూరెన్స్ బాండ్లు అందజేసారు. అనంతరం ఆయన జివి ఆంజనేయులు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా విలేకరుల మిత్రులకు ఇన్సూరెన్స్ బాండ్లు అందజేయడం చాలా సంతోషంగా ఉ ందన్నారు. ఈ యొక్క ఇన్సూరెన్స్ సంబంధించి ప్రతి ఒక్క జర్నలిస్టులకి మెడికల్ ఇన్సూరెన్స్ 2 లక్షలు ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ 5 లక్షలు కవరేజ్ ఉంటుంది అన్నారు. అదే విధంగా నరసరావుపేటలోని ప్రతి ఒక్క జర్నలిస్టులకి ఏ అవసరం వచ్చిన నా వంతు సహకారం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, మనుకొండ శివప్రసాద్, కొట్టా కిరణ్ కుమార్, గోనుగుంట్ల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ నరసరావుపేట యూనియన్ నాయకులు టీవీ9 ప్రసాద్, ఐ న్యూస్ నాగరాజ్, ఏబీఎన్ లక్ష్మయ్య, ప్రజాపాలన నందిగం సుధీర్ బాబు, విశాలాంధ్ర రమేష్ , మీడియా మిత్ర కొనిజేటి రమేష్, కందుల అనిల్ కుమార్, ప్రభుదాస్, మల్లి, నాగరాజు స్వర్ణ , శ్రీనివాసరావు తదితర నరసరావుపేట విలేకరుల పాల్గొన్నారు

## జనవరి 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు రోడ్డు సేఫ్టీ వారోత్సవాలు: డి ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబు



అమలాపురం జనవరి 11 ప్రజాపాలన ప్రతినిధి. రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంతీయ అధ్యక్షులు అరిగెల వెంకట రామారావు అధ్యక్షతన ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు రోడ్డు సేఫ్టీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవె న్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు రోడ్ సేఫ్టీ వారోత్సవాలను డిఆర్ఓ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వలన మానవ వనరులను కోల్పో వడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదాల్లో వికలాంగులు అగుట వలన కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, దేశాభివృద్ధికి నష్టం వాటిల్లుతుందని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాలు వలన అదనపు వైద్య ఖర్చులు అగుటవలన ఆర్థికంగా ఆయా కుటుంబాలు ఎంతో నష్టపోవడం జరుగుతుందన్నారు అలాగే తండ్రిని కోల్పోయిన వారు, కొడుకును కోల్పోయిన వారు, భర్తను కోల్పోయిన వారు అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటువంటి దుస్థితిని ఎదుర్కొ నేందుకు అందరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# అప్పుల్లో రాష్ట్రం..కష్టాల్లో జనం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 11 (ప్రజా పాలన ప్రతినిధి) :మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అంతా అవినీతి మయమేనని ధ్వజమెత్తారు.నరసరావుపేట నియోజకవర్గంలో ములకలూరు, తురుమెల్ల గ్రామాలలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్ర మంలో భాగంగా టీడీపీ శ్రేణులతో కలిసి పర్యటించారు. జగన్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.అన్నింటి ధరలు పెరిగిపోవడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులో చిక్కుకున్నారన్నారు.అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

**టీడీపీ అధికారం చేపట్టగానే చంద్రన్న కానుకలు**

రొంపిచర్ల:-రాష్ట్రంలో టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే చంద్రన్న కానుకలను తిరిగి ప్రారం భిస్తామని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తెలిపారు.మంగళవారం రొంపిచర్ల మండలం తురుమెల్ల గ్రామంలో నిర్వహించిన "ఇదేం ఖర్మ. మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాట్లాడారు వైసీపీ పాలనలో అక్రమాలు,అన్యాయాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని. ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత మూడున్నర సంవత్సరాలుగా వైసిపి దౌర్జన్యాలు దుర్మార్గాలు




పల్నాడు జిల్లా. వినుకొండ. జనవరి 11 ( ప్రజా పాలన ప్రతినిధి.) :"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' 'టీడీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి,ప్రధాన ప్రతిపక్ష నేత,నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మంగళవారం నాడు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్య క్రమాన్ని ఈపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాటన్ వెంకట కోటేశ్వరరావు అధ్వర్యంలో ఈపురు మండలం అగ్నిగుండాల గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ.ఆంజనేయులు ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు ఇంటింటికి వెళ్లి గత మూడున్నర ఏళ్లుగా జగన్ రెడ్డి హయాంలో తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రం ద్వారా ప్రజల నుండి లిఖిత పూర్వకముగా తీసుకున్న తర్వాత వారి మొబైల్ నెంబర్ నుండి మాతో కలిసి పోరాడేందుకు "9261292612" నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి ఈ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు నిరసన తెలియజేయడం జరిగింది. అలాగే, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు దేశవ్యాప్తంగా తీసుకువెళ్లిబోతున్నామని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు/గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.పరంశివన్





తిరుపతి జిల్లా ప్రజా పాలన ప్రతినిధి శ్రీకాళహస్తి : ప్రజా పాలన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పి పరంశివన్ ఈ సందర్భంగా డాక్టర్ పరమశివం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్ట్స్ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి పెద్ద రాజకీయ పార్టీ గా ఆవిష్కరించబోతుంది కనుక బహుజనులు అంతా ఏకమై పా ర్స్ సభ్యత్వం తీసుకోవాల్సిందిగా కోరుతున్నట్టు ఆయన చెప్పారు ఇదే సందర్భంగా పార్ట్స్ ఒక ముఖ్య ఉద్దేశం బీసీలు ముఖ్యమంత్రి చేయడమే అని చెప్పారు బహుజన లా యొక్క రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కోఆర్డినేటర్ పరమశివం చెప్పారు ఈ కార్యక్రమంలో పార్ట్స్ సభ్యులు రెడ్డప్ప ఇంద్రమని రాజుల పాలెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో భాగంగా కేపీఎల్ టోర్నీ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 11 : తగరపువలస ఫుట్బాల్ గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈరోజు భీమిలీ జోన్ జోన్ జీవీఎంసీ 1వ వార్డ్ చిట్టివలస ఫుట్ బాల్ మైదానంలో స్థానిక యూత్ అధ్వర్యంలో లికేపీఎల్లి క్రికెట్ లీగ్ నిర్వహించారు...ఈ యొక్క లికేపీఎల్లి క్రికెట్ లీగ్ కు ముఖ్య అతిథులుగా వైసీపీ సీనియర్ నాయకులు అక్కరామాని.చినబాబు, పందిరి.విజయకుమార్ మరియు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ. శ్రీనివాస్ రెడ్డి ఓ ఎస్ జి ఫౌండేషన్ అధ్యక్షులు శివ దళాయి చేతులు మీదగా ప్రారంభించారు.... మూడు రోజులు నిర్వహించిన ఈ టోర్నీలో 5జట్లు పాల్గొనగా ఒకొక టీమ్ నాలుగు మ్యాచ్ లు అడనున్నారని లికేపీఎల్లి క్రికెట్ లీగ్ నిర్వాహకులు సునీల్,చిట్టి,జీవా, మురళి తెలిపారు...ఈ కార్యక్రమంలో స్థానిక యువత,క్రీడా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... ఇప్పటికే 4 సీజన్స్ ముగించుకొని ఈ ఏడాది 5 వ సీజన్ ప్రారంభించారు యువత పండగ సమయంలో చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచి ఆట విడుపు దిశగా ఇటువంటి టోర్నమెంట్లో పాల్గొనడం మంచి విషయం అని టోర్నీ ప్రారంభించిన అతిథులు పేర్కొన్నారు

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 12, జనవరి 2023

## సిబిఐ, ఈడీ విశ్వసనీయత ఎంత?

'దేశంలో ఆర్థిక కుంభకోణాలు జరిగినప్పుడు సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రవేశించినప్పుడల్లా ఆ కేసుల విచారణలో తీవ్ర ఆలస్యం జరుగుతుందని మా అనుభవం చెబుతోంది. ఏళ్ల తరబడి విచారణ సాగుతూనే ఉంటుంది. ఇప్పటివరకు ఎన్ని ఆర్థిక కుంభకోణాలకు పరిష్కారాలు లభించాయో మీరు చెప్పగలరా?' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఆర్. షా, జస్టిస్ సి.టి.కుమార్‌లు గత వారం ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సిబిఐ, ఈడీ సంస్థల తరఫున న్యాయవాదులు సమాధానం చెప్పలేకపోయారు. దాదాపు పదేళ్ల క్రితం ఒడిషా, పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాం రాష్ట్రాల్లో దాదాపు పదివేల కోట్ల మేరకు సామాన్య ప్రజలనుంచి వసూలు చేసిన శారదా చిట్ ఫండ్ కుంభకోణం ఇంతవరకూ ఒక కొలిక్కి రాలేదు. నిజానికి 2014లోనే సుప్రీంకోర్టు ఈ కుంభకోణంపై విచారణకు ఆదేశించినప్పటికీ ప్రజలకు సిబిఐ న్యాయం చేయలేకపోయింది. 'వందల కోట్ల పెట్టుబడులు పెట్టిన బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు న్యాయం చేసే విషయంలో సిబిఐ డైరెక్టర్‌కు సమయం లేదా? పదేళ్లు, ఇరవై ఏళ్లు, ముప్పై ఏళ్లు... ఇలా విచారణకు ఎన్నేళ్లు పడుతుంది? విచారణ ప్రారంభించిన తర్వాత ఎంతమందికి డబ్బు చెల్లించారు?' అని సిబిఐని కోర్టు నిలదీసింది. ఈ కుంభకోణానికి పాల్పడిన వారు ఇంకా ప్రజల డబ్బును అనుభవిస్తున్నారని, ఆ డబ్బుతోనే కేసులు వాదిస్తున్నారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చాలా కేసుల్లో ఈ అక్రమ డబ్బు షెల్ కంపెనీల సహాయంతో విదేశాలకు తరలిపోతోందని, ఒకసారి నిందితులు విదేశాలకు పారిపోయాక వారిని దేశానికి రప్పించేందుకు అక్కడ కోర్టుల చుట్టూ మనం తిరగాల్సి వస్తోందని కూడా ఉన్నత న్యాయస్థానం పేర్కొంది.ఆసక్తికరమయిన విషయం ఏమిటంటే సిబిఐ పనితీరుపై వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముఖేష్ కుమార్ రసిక్ భాయి షా గతంలో అయిదున్నరేళ్లు సిబిఐ తరపున న్యాయవాదిగా ప్రాతినిధ్యం వహించారు. గుజరాత్‌కు చెందిన జస్టిస్ షాకు సిబిఐలో జరుగుతున్నదేమిటో బాగా తెలుసు. సిబిఐలో కస్టమ్స్ , ఎక్సైజ్ విభాగాలనుంచి అధికారులను డిప్యుటేషన్‌పై తీసుకువస్తారని, వారికి దర్యాప్తులో అనుభవమే ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. చిన్న చిన్న విషయాలకూ సిబిఐలో సమయం పడుతుందని, ప్రతి చిన్న విషయానికీ డైరెక్టర్ అనుమతి కావాలని ఆయన అన్నారు. వ్యవస్థల్ని మార్చకుండా జరిగేదేముండదని ఆయన చివరకు అభిప్రాయపడ్డారు. మరో అయిదునెలల్లో పదవీవిరమణ చేయనున్న జస్టిస్ షాకు తన హయాంలో కూడా చిట్‌ఫండ్ కుంభకోణంలో న్యాయం జరిగే అవకాశాలు తక్కువేనని తెలియకపోలేదు. అంతకు ముందు గత న్యాయమూర్తుల హయాంలో కూడా ఎన్నోసార్లు ఈ చిట్‌ఫండ్ కుంభకోణాల విచారణలు జరిగాయి. దర్యాప్తు సంస్థలు పలుసార్లు సుప్రీంకోర్టు మందలింపులకు కూడా గురయ్యాయి. కాని చివరకు న్యాయమూర్తులు, సిబిఐ డైరెక్టర్లు మారడమే కాని ప్రజలకు న్యాయం జరిగే అవకాశాలు చాలా తక్కువ.జస్టిస్ షా పేర్కొన్నట్లు ఒకసారి డబ్బు విదేశాలకు తరలి వెళ్లి, నిందితులు పారిపోయిన తర్వాత ఆ దర్యాప్తునకు ఎంతకాలం పడుతుందో కూడా తెలియదు. లుక్ అవుట్ నోటీసులు, రెడ్ కార్నర్ నోటీసులకే చాలా సమయం పడుతుంది. ఫలానా దేశంలో కోర్టు విచారిస్తోందని, ఎప్పుడైనా నిందితులను సిబిఐ దేశానికి తీసుకురావచ్చని పత్రికల్లో చాలాసార్లు పతాక శీర్షికల్లో వార్తలు వస్తాయి. ఆర్థిక అక్రమాలకు పాల్పడి విదేశాలకు పరారయిన 72 మంది భారతీయుల్లో ఎంత మందిని, ముఖ్యంగా మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చారు? ఇప్పటికి ఇద్దర్ని మాత్రమే తీసుకురాగలిగారని ఒక ఆర్టీఐ సమాచారాన్ని బట్టి తేలింది. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, నీషల్ మోడీ, మెహుల్ చోక్సీ లాంటి ఎందరో వ్యాపారులు తమ కుటుంబాలతో సహా విదేశాల్లో ఉన్నారు. వీరు కాక పరేఖ్‌లు, పటేల్‌లు, గోయల్‌లు ఎందరో! ఎంతమందిని ప్రభుత్వం తీసుకురాగలిగింది? తీసుకువచ్చిన వారిలో పదికోట్ల నుంచి 40 కోట్ల వరకు బ్యాంకులను మోసం చేసిన వారు ఉన్నారు కాని వందలాది కోట్లను మింగిన తిమింగలాలను ఇంకా భారత ప్రజలు చూడాల్సి ఉన్నది. కొన్ని కేసుల్లో ఆస్తులను అమ్మి బ్యాంకులు కొంతవరకు డబ్బును సమకూర్చుకోగలిగాయి కాని ప్రభుత్వం నిందితులకు శిక్షపడేలా మాత్రం చేయలేకపోయింది. భారత ఏజెన్సీల కళ్లు కప్పి వారు విదేశాలకు పారిపోయారంటేనే మన ఏజెన్సీలు ఎంత కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయో అర్థం అవుతుంది. విదేశీపర్యటనలకు, అక్కడి కోర్టుల్లో వాదించేందుకు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయో కూడా చెప్పలేం. ఒక సందర్భంలో మెహుల్ చోక్సీని భారతదేశానికి తీసుకువచ్చేందుకు ప్రైవేట్ విమానాన్ని కూడా డొమినికాకు తీసుకువెళ్లారు. తాను భారతదేశ పౌరుడినే కాదని వాదిస్తున్న చోక్సీ అక్కడి నుంచి తాను నివసిస్తున్న ఆంటిగువాకు వెళ్లిపోయారు.విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీలు ముగ్గురే దాదాపు రూ. 23 వేల కోట్ల మేరకు బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయారు. తాము అవినీతిపై తీవ్ర పోరాటం చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ దేశాన్ని లూటీ చేసిన వారిని విదేశాలనుంచి రప్పిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పదే పదే ప్రకటిస్తూనే ఉన్నారు. ఈ ప్రకటనలు కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకేనన్న అనుమానాలు లేకపోలేదు. ఇంతవరకూ ఒక్క ఆర్థిక నేరస్థుడి పేరు కూడా ఆయన ప్రస్తావించలేదు. పైగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కార్పొరేట్లకు భారీ రుణాలు లభిస్తూనే ఉన్నాయి. ప్రతి ఏటా లక్షల కోట్ల మేరకు ఈ రుణాలను రద్దు చేస్తున్నట్లు పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటిస్తూనే ఉన్నారు. సంపద సృష్టించేవారికి పెద్దఎత్తున రుణాలు ఇవ్వండి అని 2021లో జరిగిన ఒక సమావేశంలో ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికలు వచ్చేలోగానైనా ఒక్క మహా ఆర్థిక నేరస్థుడినైనా ఆయన దేశానికి తీసుకువచ్చి జైలుకు పంపించగలరా అన్నది తేలాల్సి ఉన్నది.కోర్టుల ద్వారానో, మరో రకంగానో సిబిఐ ఆర్థిక నేరాలను విచారిస్తున్నది కనుక మనకు కనీసం సమాచారం తెలుస్తోంది. కాని దేశంలో అనేక చోట్ల సిబిఐ దాకా రాని అనేక భారీ ఆర్థిక నేరాలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో పదివేల కోట్ల రూపాయల మేరకు ఆదివాసీల నుంచి చిట్‌ఫండ్‌ల పేరుతో లూటీ చేశారని, ఇది శారదా కుంభకోణం కంటే ఎంతో పెద్దదని గుజరాత్‌కు చెందిన ఎన్జీవో 'ఏక్ ఆవాజ్-ఏక్ మోర్చా' సంస్థ కన్వీనర్ రోమెల్ సుతారియా కొద్ది రోజుల క్రితం వెల్లడించారు. ఇలాంటి ఆర్థిక నేరాలపై ఎప్పుడో ఒకప్పుడు కోర్టులు పట్టించుకుని సిబిఐ, ఈడీ విచారణకు ఆదేశించినా సరిపోదు. సిబిఐ, ఈడీల విశ్వసనీయత మాత్రం ఎంత?అసలు బ్యాంకుల నుంచి వేల కోట్లు లూటీ చేసిన వారి గురించి ప్రజలకు ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదు? వారి పేర్లను ఎందుకు దాచిపెడుతున్నది? రిజర్వు బ్యాంకు వర్గాల ప్రకారం 312 మంది బడా వ్యాపారులే 72 శాతం మేరకు బ్యాంకులకు రుణాలను ఎగ్గొట్టారు, అయినప్పటికీ ప్రభుత్వం ప్రజల డబ్బును వారికి దోచిపెడుతూనే ఉన్నది. శ్రీలంకలో జీడీపీ కంటే రెండు రెట్లు ఎక్కువగా బ్యాంకులకు రావల్సిన రుణాలు ఉన్నాయన్నది ఒక అంచనా. బ్యాంకులు గత అయిదేళ్లలో రాబట్టిన రుణాలకు రెట్టింపు మేరకు రాని బాకీలు (నిరర్థక ఆస్తులు) పెరిగిపోయాయి.

# ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరణకు సిద్ధం చేసిన మోడీ

2015-2016 నుండి 2021-2022 వరకు ఏడు సంవత్సరాల కాలంలో కేంద్ర బడ్జెట్ నుండి బ్యాంకులకు పెట్టిన పెట్టుబడులు ప్రజల డబ్బులే. బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు తిరిగి చెల్లించేది ప్రజల డబ్బులే. ఈ కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణా లాభాలు రూ. 14,91,177 కోట్లు...కార్పొరేట్ కంపెనీలు కట్టాల్సిన పారు బకాయిల స్థానంలోకి తరలించబడ్డాయి. కేంద్ర బడ్జెట్ నుండి ప్రభుత్వం బ్యాంకులకు ఇచ్చింది రూ. 3,91,000 కోట్లు. మొత్తంగా ప్రజల డబ్బులతో కార్పొరేట్లు లాభపడింది రుణాల రద్దు రూపంలో రూ. 8,16,421 కోట్లు. పైగా కార్పొరేట్ కంపెనీల రాని బాకీల వలన పెట్టుబడుల రూపంలో ప్రభుత్వం సమకూర్చింది రూ. 3,91,000 కోట్లు. మొత్తం కలిపి రూ. 12,07,421 కోట్లు అవుతుంది. ఇది ఎవరి ప్రభుత్వమో ఇప్పుడు అర్థమవుతుంది.ప్రభుత్వ రంగ సంస్థల విధానాన్ని ప్రకటిస్తామని 2020-2021 బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఆ తరువాత కొద్ది కాలానికే సదరు విధానం వచ్చేసింది. వ్యూహాత్మక రంగాలలో మినహా మిగతా రంగాల్లో వున్న ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించడం ఆ విధానం లక్ష్యం. అందులో కూడా ఒక్కో రంగంలో కేవలం నాలుగు సంస్థలు మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో వుంటాయి. కానీ వాటిలో ప్రభుత్వ వాటా 26 శాతానికి పరిమితం చేయబడుతుంది. మెజారిటీ వాటాలు ప్రైవేటు రంగానికి అమ్మి వేయబడతాయి. బ్యాంకింగ్ రంగం వ్యూహాత్మక రంగం. నాలుగు బ్యాంకులు మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో వుంటాయి. అదీ కేవలం 26 శాతం మైనారిటీ వాటాలతో. మిగతావన్నీ పూర్తి ప్రైవేటీకరణకు గురౌతాయి. పల్లెటూళ్ళలో గేదెలను అమ్మబోయే ముందు వాటిని గట్టిగా మేపుతారు. రోజూ కడుగుతూ నున్నగా తయారుచేస్తారు. ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలు ఎగ్గొట్టిన పారు బకాయిలు బాగా తగ్గిపోయాయి. ప్రభుత్వ బ్యాంకులకు వుండీ వుండీ లాభాల వరద వచ్చి పడింది. నష్టాలు ఎగిరిపోయాయి. అందరికీ అనుమానాలు వచ్చాయి. ఇదెలా సాధ్యమైందని మెదళ్ళు తొలిచివేయబడుతున్నాయి. మోడీ మంత్రాంగం తెలిసిన వారికి అంత ఆశ్చర్యం కలగదు. మనది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలకు చెందిన ప్రభుత్వం నడుస్తుంది. మరలా ఎన్నికలు వచ్చేంతవరకు ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకూడదు. ఎవరైనా ఈ ప్రభుత్వంతో తేల్చుకోదల్చుకుంటే ఎన్నికలలో తప్ప మరెక్కడా మాట్లాడకూడదని పాలకులు నూరిపోస్తున్నారు. నిబంధనల ప్రకారం వసూలు కని బాకీల మేరకు




బ్యాంకులు తమ నిర్వహణ లాభాలను బదిలీ చేయాలి. 2021 డిసెంబర్ 31 నాటికి 43 బడా కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ బ్యాంకులకు రూ. 5,44,000 కోట్లు బకాయి పడ్డాయి. వీటిలో బడా రుణ గ్రహీతల వాటా 2020-21 లో 66.4 శాతం. ఈ బాకీల మేరకు నిర్వహణా లాభాలను భవిష్యత్ అవసరాల ఖాతాకు బదిలీ చేయాలి (దీనినే ప్రొవిజనింగ్ అంటారు). అటువంటి బాకీలను కనుక 4 సంవత్సరాలలో తిరిగి రాబట్టుకోలేకపోతే వాటిని రద్దుచేస్తారు. 2016-2017 నుంచి 2021-22 వరకు 6 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ బ్యాంకులు రూ. 8,16,421 కోట్ల పారు బకాయిలను రద్దుచేశాయి. బ్యాంకులు తమ ఖాతాలలో ఈ మేరకు భవిష్యత్ అవసరాల ఖాతాకు ఖర్చు రాసుకొని వాటిని బడా కార్పొరేట్ కంపెనీల పారుబకాయిలకు జమచేస్తాయి. 2017-18, 2018-2019 రెండు ఆర్థిక సంవత్సరాల కాలంలో తమ నిర్వహణా లాభాలనే కాకుండా, పెట్టుబడుల నుండి కూడా రూ. లక్ష కోట్లను భవిష్యత్ అవసరాల ఖాతా (ప్రొవిజినింగ్)కు బదిలీ చేశాయి. అంటే మరో కోణంలో చూస్తే బ్యాంకులు రెండు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయల నికర నష్టాలను చవిచూశాయి. ఆ తరువాత మూడు సంవత్సరాలలో 2019-2020 నుండి 2021-2022 వరకు బ్యాంకులకు రూ. 1,24,373 కోట్ల నికర లాభాలు వచ్చిపడ్డాయి. ఇదెలా సాధ్యమైంది? రాని బాకీలు రద్దు చేయబడుతున్నాయి. కాబట్టి నిర్వహణా లాభాలను భవిష్యత్ అవసరాలకు బదిలీ చేయటం బాగా తగ్గింది. నికర లాభాలు బాగా పెరుగుతున్నాయి.కథ ఇంతటితో ముగిసిపోదు. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం రిస్కుతో కూడుకున్న రుణాలలో 12 శాతం మేరకు బ్యాంకులు తమ పెట్టుబడులను పెంచుకోవాలి. ఈ బడా కార్పొరేట్ కంపెనీలు ఎగ్గొట్టిన పారు బకాయిల స్థానంలో నిర్వహణా లాభాలను బదిలీ చేయటం వలన, వాటిని రద్దు చేయడం వలన ప్రభుత్వ బ్యాంకులు నష్టాలను చవిచూశాయి. వాటి పెట్టుబడులు కరిగిపోతున్నాయి. నిబంధనల మేర పెట్టుబడులను పెంచుకోవాలి. ప్రభుత్వ బ్యాంకుల ఖాతాల దుమ్ము దులిపి శుభ్రం చేయటానికి మోడీ ప్రభుత్వం రెండు మార్గాలను అనుసరించింది. ప్రభుత్వ బ్యాంకులను బలోపేతం చేయకపోతే ఎవరూ కొనరు. మొదటి పద్ధతి బ్యాంకుల విలీనం. ఒకప్పుడు 27 ఉండే ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పుడు 12కు తగ్గాయి. ఒక గట్టి బ్యాంకుతో రెండో, మూడో ఓడు బ్యాంకులను విలీనం చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడాలో విజయా బ్యాంక్, దేనా బ్యాంకులను కలిపిన తరువాత రూ. 8,339 కోట్లు వున్న నష్టం, రెండు సంవత్సరాలు తిరిగే సరికి రూ. 828 కోట్ల లాభాలలోకి వచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఓరియెంటల్ బ్యాంకు, యునైటెడ్ బ్యాంకులు విలీనం చేసిన తరువాత ఒక్క సంవత్సరంలోనే రూ. 8310 కోట్ల నికర నష్టం రూ. 2026 కోట్ల నికర లాభంగా మారింది. విలీనాల వలన బ్యాంకుల సంఖ్య, శాఖల సంఖ్య తగ్గుతోంది. ప్రజల సేవలు తగ్గుతాయి. రెండో పద్ధతి ప్రకారం ప్రభుత్వ రంగ బ్యాంకుల పెట్టుబడుల శాతాన్ని తగినంతగా పెంచడానికి, నష్టాలను పూడ్చడానికి 2010-2011 నుండి 2017-18 ఆర్థిక సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి రూ. 1,12,000 కోట్లను బదిలీ చేసింది. ఆ తరువాత బడ్జెట్ నుండి బదిలీ చెయ్యటం ఆపేసి, ప్రభుత్వ బ్యాంకులకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చడానికి బాండ్లు జారీ చేయడం మొదలుపెట్టింది. ఏప్రిల్ 2022 వరకు రూ. 2,79,000 కోట్ల బాండ్లను జారీచేసింది. అంటే ఆ మేర పెట్టుబడులను సమకూర్చింది.కేంద్ర ప్రభుత్వం బాండ్లు (అప్పుపత్రాలు) జారీ చేస్తుంది. ప్రభుత్వ బ్యాంకులు తమ వద్ద ఉన్న ప్రజల డిపాజిట్లతో వాటిని కొంటాయి. ఆ బాండ్లు బ్యాంకు పెట్టుబడులుగా మారతాయి. పరోక్షంగా చూస్తే ప్రజల డిపాజిట్లు బ్యాంకు పెట్టుబడులుగా మారతాయి. ఆ బాండ్ల మీద బ్యాంకులకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఏప్రిల్ 2022 వరకు ప్రభుత్వం బాండ్ల రూపంలో బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు రూ. 2,79,000 కోట్లను 2028 నుండి 2031 మధ్య కాలంలో చెల్లించాలి. ఏ సంవత్సరంలో ఎంత అప్పు తిరిగి చెల్లించాల్సి ఉంటుందో, ఆ అప్పు ఆ సంవత్సరపు బడ్జెట్ నుండి చెల్లించాలి.

2015-2016 నుండి 2021-2022 వరకు ఏడు సంవత్సరాల కాలంలో కేంద్ర బడ్జెట్ నుండి బ్యాంకులకు పెట్టిన పెట్టుబడులు ప్రజల డబ్బులే. బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు తిరిగి చెల్లించేది ప్రజల డబ్బులే.ఈ కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణా లాభాలు రూ. 14,91,177 కోట్లు...కార్పొరేట్ కంపెనీలు కట్టాల్సిన పారు బకాయిల స్థానంలోకి తరలించబడ్డాయి. కేంద్ర బడ్జెట్ నుండి ప్రభుత్వం బ్యాంకులకు ఇచ్చింది రూ. 3,91,000 కోట్లు. మొత్తంగా ప్రజల డబ్బులతో కార్పొరేట్లు లాభపడింది రుణాల రద్దు రూపంలో రూ. 8,16,421 కోట్లు. పైగా కార్పొరేట్ కంపెనీల రాని బాకీల వలన పెట్టుబడుల రూపంలో ప్రభుత్వం సమకూర్చింది రూ. 3,91,000 కోట్లు. మొత్తం కలిపి రూ. 12,07,421 కోట్లు అవుతుంది. ఇది ఎవరి ప్రభుత్వమో ఇప్పుడు అర్థమవుతుంది. బేతాళుడి కథ అంత తొందరగా ముగియదు. బేతాళుడి ప్రశ్నలకు విక్రమార్కుడు సరైన జవాబులు చెప్పేంత వరకు చందమామ సీరియల్ కొనసాగుతుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులకు సంబంధించిన ఒక అంకం ముగిసింది. మరో అంకం మొదలవుతుంది. అది మొదలైతే ప్రభుత్వ బ్యాంకుల కథ సమాప్తమవుతుంది. ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు అంతా సిద్ధమైంది. ఇక వాటిని ప్రైవేటీకరించడమే తరువాయి. మోడీ ప్రభుత్వం బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లును సిద్ధం చేసింది. 2020-2021 బడ్జెట్ ఉపన్యాసంలో రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను పూర్తిగా ప్రైవేటీకరిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. అవి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులని వార్తల్లో వచ్చాయి. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లులో ప్రభుత్వ బ్యాంకులలో ప్రభుత్వ వాటా 26 శాతానికి కుదించబడింది. ప్రభుత్వ రంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటాలను 33 శాతానికి తగ్గించాలని 1998లో రెండో నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసి 4, 5 బ్యాంకులుగా మార్చాలని 1991లో మొదటి నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ఈ రెంటినీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు అమలు చేస్తున్నది. ప్రభుత్వ బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి ప్రభుత్వ రంగ బ్యాంకులు పోతాయి. ప్రజల దోపిడీ మరింత తీవ్రమవుతుంది.

# మన్ను మిన్ను తెలియని మందు బాబులు

మద్యం మనిషిని మరో జగత్తుకు తీసుకెళ్లుతుంది. మత్తులో మునిగినవారు వింతగా విడ్డూరంగా ప్రవర్తిస్తారు. విశాఖపట్టణంలో సముద్ర తీరాన ఒక యువతి కావచ్చు లేదా ఒడిషా అడవులలో ఏనుగులు కావచ్చు లేదా విమానయానంలో ఉన్న ఒక పెద్ద మనిషి కావచ్చు... మద్యం మైకంలో అటువంటి ప్రవర్తనా వైచిత్రికి ఎవరూ మినహాయింపు కాదు. నేల-నింగి మధ్య ఆకాశయానంలో చాలా మంది మద్యం సేవించడం మామూలే. తాగిన మత్తులో ఎంతో మంది మితిమీరి ప్రవర్తించిన ఉదంతాలూ లెక్కకు మించి ఉన్నాయి. ఇటీవల విమాన ప్రయాణీకుడు ఒకరు మందు ప్రభావంలో తోటి ప్రయాణీకురాలిపై మూత్రవిసర్జన చేశాడు! ఇది అరుదు. అంతేకాదు దిగ్భ్రాంతికరం. అంతకు మించి వివాదాస్పదం. కనుకనే ఈ విచిత్ర ఘటన విస్తృతంగా ప్రజల దృష్టిని ఆకర్షించింది.ప్రపంచ వ్యాప్తంగా పౌర విమానయాన సంస్థలు తమ సేవలను ప్రచారం చేయడంలో విమానం లోపల తాము అందించే ఆహారం, మద్య పానీయాలను ప్రధానంగా వివరిస్తాయి. మాములు శ్రేణిలో ప్రయాణించే సగటు ప్రయాణీకులకు అదనంగా ఒక్క చపాతీ లేదా పిడికెడంత అన్నం పెట్టడానికి అంగీకరించని విమాన సిబ్బంది ఉన్నత శ్రేణిలో ప్రయాణించే వారికి మాత్రం మనస్ఫూర్తిగా మద్యం సమకూర్చడం విచిత్రం.సాధారణంగా ప్రయాణీకులకు అందించే మద్య పానీయాలు, వాటిని సేవించేందుకు ఉన్న బార్ వైశాల్యం ఆధారంగా అంతర్జాతీయ ప్రయాణాలకు అనువైన ఎయిర్‌లైన్స్‌లను ఎంచుకోవడం పరిపాటి. లగేజి, సౌకర్యవంతమైన సీటు కాకుండా మద్యం అంశం ప్రాతిపదికన ఎయిర్‌లైన్స్‌లను ఎంపిక చేసుకోవడానికి కూడ అనేక మంది ప్రయాణీకులు ఆసక్తి చూపుతారు. గల్ఫ్ దేశాల విషయానికి వస్తే కువైత్ ఎయిర్‌వేస్, ఎయిర్ అరేబియాలలో మాత్రం ఇస్లామిక్ నిబంధనల కారణాన మద్యపానీయాలపై సంపూర్ణ నిషేధం ఉన్నది. మెరుగైన టిక్కెట్ ధరతో పాటు నాణ్యమైన ప్రసిద్ధ బ్రాండ్ల మద్యాన్ని అందిస్తున్న కారణాన దుబాయి కేంద్రంగా పనిచేసే ఏమిరేట్స్ ఎయిర్‌లైన్స్ మాత్రం ఒక్క గల్ఫ్‌లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అగ్రభాగంలో ఉంది. మద్యం విషయంలో ఏ పౌర విమానయాన సంస్థ అయినా ఏమిరేట్స్ తరువాతే. 21 సంవత్సరాల పాతదయిన రాయల్ సాల్యూట్ విస్కీని ఉచితంగా ఏమిరేట్స్ అందిస్తుంది. సీట్ల వద్దనే ప్రయాణీకులకు తాగినంతగా ఇవ్వడమే కాకుండా ఏ%--%380 విమానంలోని మొదటి అంతస్థులో బిజినెస్ క్లాస్ వెనుక భాగంలో ప్రత్యేకంగా ఒక బార్ కూడా ఉంటుంది. సాధారణంగా వి.ఐ.పి.లు విమానాలలో బార్‌లోనే కలుస్తుండడం కద్దు. మొత్తానికి నింగిలో ప్రయాణీకుడు నిలకడగా ఉన్నంత వరకు అతనికి విమాన సిబ్బంది మద్యాన్ని అందిస్తారు.న్యూయార్క్ నుంచి న్యూఢిల్లీకి బిజినెస్ క్లాస్‌లో ప్రయాణిస్తున్న 34 ఏళ్ళ శంకర్ మిశ్రా మోతాదుకు మించి మద్యం సేవించాడు. ప్రకృతి పిలుపునకు అతనెలా ప్రతిస్పందించాడో తెలుసా? తన సీటు నుంచి లేచి మూత్రశాలకు వెళ్ళి విసర్జన చేయడానికి బదులుగా అవతలి వైపు సీటులో ఉన్న 70 ఏళ్ళ మహిళపై ధారపోశాడు! మరో ఉదంతంలో పారిస్ నుంచి న్యూఢిల్లీ వెళ్లుతున్న విమానంలో మద్యం మైకంలో ఒక ప్రయాణీకుడు తోటి ప్రయాణీకురాలి దుప్పటిపై మూత్ర విసర్జన చేశాడు! దీనిపై ఆ బాధితురాలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.ప్రయాణీకుడు మోతాదుకు మించి మద్యాన్ని సేవించడం వల్లే ఈ విపరీత చర్యకు పాల్పడ్డాడనేది స్పష్టం. అయితే విమానంలో ప్రయాణీకుడికి కావల్సిన మద్యాన్ని ఉచితంగా అందించడం సబబేనా? దీనిపై గౌరవ సమాజం మౌనంగా ఉండిపోతోంది. నేరమంతా ఒక్క ప్రయాణీకుడిదేనా? అతనికి కావల్సినంత మద్యాన్ని అందించిన విమానయాన సంస్థ విధాన లోపం ఏమి లేదా?ఆసక్తికరమైన విషయమేమిటంటే తనపై మూత్ర విసర్జన చేసిన మందుబాబుపై కాకుండా పైలట్‌తో సహా విమాన సిబ్బంది ప్రదర్శించిన నిర్లిప్త వైఖరిపై ఆ మహిళా ప్రయాణీకురాలు ఏయిర్ ఇండియా యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. మూత్రానికి తడిసిపోయిన తనకు మరో సీటు కేటాయించడంలో విమాన సిబ్బంది ప్రదర్శించిన నిర్లక్ష్యంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులోని కీలకాంశాలను విస్మరించి దాని ప్రాతిపదికనే పోలీసులు విభిన్న సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు!మూత్ర విసర్జనకు ముందు, తన సీటులో ఇష్టానుసారం తాగుతూ పక్క సీటులోని మహిళతో సహా ఎవరికీ ఆ ప్రయాణీకుడు ఇబ్బంది కలిగించలేదు. మరి అతనిపై మోపిన అభియోగం ఏమిటో తెలుసా? ఫిర్యాదు చేసిన మహిళను లైంగికంగా వేధించాడనే ఆరోపణపై భారతీయ శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. ఔచిత్యమున్నదా? లేదనేది స్పష్టం. అయితే ఎవరూ ప్రశ్నించడంలేదు. ప్రసార మాధ్యమాల ఒత్తిడి, అధికార పక్షాల అభీష్టాల మేరకు జరిగే విచారణ, అందుకు తగినట్లుగా న్యాయ వ్యవస్థ వ్యవహరించే తీరు కేసుల మౌలిక అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

# అప్రజాస్వామిక జీవో నెంబర్ 1 ను రద్దు చేయాల్సిందే: రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి): రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసుకునే బహిరంగ సభలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం 1తక్షణమే రద్దు చేయాలని వివిధ రాజకీయ పార్టీల నేతలు ,ప్రజాసంఘాల ప్రతినిధులు ముక్తకంఠంతో నినదించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాశి జీవో నెంబర్ వన్ తక్షణమే రద్దు చేయాలని నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కందుకూరు గుంటూరులో జరిగిన సంఘటన సాకుగా చూపి ఈ అప్రజాస్వామిక జీవో నెంబర్ 1 తీసుకురావడం దారుణం అన్నారు. జంగారెడ్డిగూడెంలో మద్యం తాగి 29 మంది ప్రాణాలు కోల్పోయారని, దానికి జగన్మోహనరెడ్డి ఎందుకు బాధ్యత వహించలేదని ప్రశ్నించారు. కనీసం ముఖ్యమంత్రి గాని ఎక్సైజ్ మంత్రి గాని బాధితులను పరామర్శించలేదని విమర్శించారు.టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైసీపీకి అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలను ఇస్తే హుందాగా వ్యవహరించాల్సిన సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిదానికి అరెస్టులు, గృహ నిర్బంధాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మూడున్నర ఏళ్ల వైసీపీ పాలనపై ప్రజల నుంచి తిరుగుబాటు ఎదురవడంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సిపిఎం నాయకులు గోపాలరావు మాట్లాడుతూ ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పని చేశారని, వారందరూ ప్రతిపక్ష నాయకులను గౌరవించారని, వారిచ్చే సలహాలు తీసుకునే వారిని గుర్తు చేశారు. రాజకీయాలు పక్కన పెట్టి ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించి పోరాటం చేయాలన్నారు. జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గోదా జాన్ పాల్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1 పై న్యాయ పోరాటం చేయాలని వైసీపీ ప్రభుత్వంలో అధికారులు జగన్ చెప్పుచేతులలో బొమ్మలుగా మారారని ఆరోపించారు.ప్రభుత్వం చేసే చట్టాలపై రాజ్యాంగబద్ధ రూల్ గురించి పాలకులకు అధికారులు చెప్పలేకపోతున్నారని విమర్శించారు. జనసేన నాయకులు షేక్ అదృఫ్ మాట్లాడుతూ ప్రజావ్యతిరేక పాలనకు ప్రజలు ఎదురు తిరుగుతున్నారనే ఈ చీకటి జీవో 1 ను తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ సలహాదారులే ఇలాంటి సలహాలు ఇస్తున్నారని విమర్శించారు. ఎంఐఎం పార్టీ జిల్లా నాయకులు మస్తాన్వలి మాట్లాడుతూ ఈ చీకటి జీవో రద్దు అయ్యేంత వరకు కూడా కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మర్రివేముల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా ఇలాంటి చీకటి జీవో 1ను తీసుకువచ్చి ప్రజా ఉద్యమాలు అడ్డుకోవాలనుకోవడం హేయమైన చర్య అని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నియోజకవర్గ స్థాయిలో అందర్నీ కలుపుకొని ఈ జీవో రద్దు అయ్యే వరకు పోరాడాలని సూచించారు. అలాగే భోగి పండగ రోజు ఈ జీవో 1 కాపీలను దగ్ధం చేయాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో %సప్త్రజూం% జిల్లా కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య, శేఖరు, బాలు ,మస్తాన్వలి, బీఎస్పీ పార్టీ నాయకులు కిషోర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆంజనేయ నాయక్, బి శివకుమారి, కామినేని రామారావు, ఎంఐఎం నాయకులు కరీముల్లా, మౌలాలి, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి గుండాల హర్ష, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు శివ ,సామేలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన రెండవ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు







పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి.)ప్రజాపాలన తెలుగు దినపత్రిక " రెండవ క్యాలెండర్ " ను ఆవిష్కరించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి మానుకొండ శివప్రసాద్ , తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా నాయకులు కొట్టా కిరణ్ కుమార్ , పల్నాడు జిల్లా ప్రజా పాలన ఇన్చార్జి నందిగం సుధీర్ బాబు, ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించే విధంగా వార్తలు రాస్తున్న ప్రజా పాలన పేపర్ కు శుభాకాంక్షలు తెలిపారు . రానున్న రోజుల్లో మంచి వార్తలు రాస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోపల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ నరసరావుపేట వారు మరియు నరసరావుపేట మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య రంగంలో పెనుమార్పులు.. ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



వత్సవాయి జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి: మండలపరిధిలోఇందుగుపల్లి గ్రామంలో 17.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయ స్సార్ విలేజ్ క్లినిక్ ను ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనస భ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోనీ ప్రజలు తమ ఊరు దాటి వెళ్లకుండా ఉన్న ఊర్లోనే వైద్య చికిత్సలు అందించేందుకు వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఏ ర్పాటు చేయడం జరుగుతుందని దీంతో వైద్యరంగం లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలి పారు.దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా వై ద్య ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అ త్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.గ్రామాల లో ఏర్పాటుచేసిన విలేజ్ క్లినిక్ లో 14 రకాల ప్రా థ మిక పరీక్షలను ఉచితంగా చేయడం జరుగు తుందని తెలిపారు.హిమోగ్లోబిన్,గర్భవతులకు యూ రిన్ పరీ క్ష,ఇతర యూరిన్ టెస్టులు,బ్లడ్ షుగర్, మలే రియా, హెచ్ఐవీ, డెంగీ,కంటి పరీక్షలు,అయోడిన్ సా ల్ట్ ప రీ క్షలు, వాటర్ టెస్టింగ్, హెపటైటిస్ బి, ఫైలేరియా, ర్యా పిడ్ టెస్ట్, కఫం పరీక్షలు ఇలా వివిధ పరీక్షలను ఎ క్కడకు వెళ్లకుండా అదే గ్రామంలో ఉన్న విలేజ్ క్లినిక్ లో చేయించుకోవచ్చున్నారుఈ కార్యక్రమం లో కేడిసి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ,జ డ్పిటిసి యేసుపోగు దేవమణి,ఎమ్మార్వో వైకుంఠ రావు,డాక్టర్ సుష్మా ప్రియదర్శిని,హర్షిదా,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు,తదితర వైద్య సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని 2 సిగ్మెంట్ పరిధిలో బొడ్రాయి సెంటర్ వద్ద నుం డి బుధవారం ఉదయం గడపగడపకు -మన ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించడంతోపాటు ప్ర భుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు -లబ్ధిదా రులకు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకు న్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98% అమలు చేసిన ఘనత ముఖ్యమం త్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మె ల్యే పేర్కొన్నారు,అర్హత ఉంటే పథకాలు ఇంటివద్దకే అందుతున్నాయని చెప్పారు, నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న సీఎం జగనన్నకు మళ్ళీ అండగా నిల వాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ వే మ సురేష్ బాబు, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, నాయకులు కాలవ పెదబాబు, ఈవో రవికుమార్, మాడుగుల శంకర్, నారిశెట్టి శ్రీనివాస రా వు తదితరులు పాల్గొన్నారు

# డిపాజిట్లపై ఒక శాతం వడ్డీ రేటు పెంపు

**సీనియర్ సిటిజన్లకు అదనంగా ఒక శాతం పెంపు**
**సువర్ణ సరిపెల్ల గోల్డ్ లోన్ స్కీమ్ 13న ప్రారంభం**
**త్వరలో అందుబాటులోకి యూపీఐ సేవలు**
**ఆర్యాపురం బ్యాంక్ చైర్పర్సన్ రామకృష్ణ తులసి వెల్లడి**



రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి:స్వర్గీయ సరిపిల్ల విశ్వేశ్వర ప్రసాదరావు నెలకొల్పిన ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ 104 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈనెల 13వ తేదీ నుంచి సువర్ణ సరిపెల్ల గోల్డ్ లోన్ స్కీము ప్రవేశ పెడుతున్నట్లు బ్యాంక్ చైర్ పర్సన్ గిరజాల రామకృష్ణ తులసి వెల్లడించారు. ఏప్రిల్ 27వ తేదీ వరకు 105 రోజులు పాటు ఉండే ఈ స్కీములో గ్రాము రేటుకి రూ.3,600 చొప్పున రుణం అందజేస్తామని ఆమె చెప్పారు గోకవరం బస్టాండ్ లోని బ్యాంక్ హెడ్ ఆఫీస్ ఆవరణలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అప్పట్లో కేవలం 325 ధనంతో, వంద రూపాయల వ్యాపారంతో ప్రారంభించిన ఈ బ్యాంక్ గత డిసెంబర్ 31 నాటికి 714 కోట్ల 83 లక్షల రూపాయలు డిపాజిట్లకు చెరిందని కలిగి ఉందని తెలిపారు. 383 కోట్ల 40 లక్షల రూపాయలు ఇచ్చినట్లు రుణాలుగా ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఇల్లు కట్టుకోవడానికి అతి తక్కువ వడ్డీగా తొమ్మిది శాతం అంటే 75 పైసలు వడ్డికి రుణం అందజేస్తున్నట్లు ఆమె చెప్పారు డిపాజిట్లలో కూడా వడ్డీ రేట్లు ఒక శాతం మేరకు పెంచామని అలాగే సీనియర్ సిటిజన్లకు అదనంగా ఒక శాతం వడ్డీ పెంచామని రామ తులసి వివరించారు రామకృష్ణ తులసి వివరించారు. బ్యాంక్ ఖాతాదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడానికి హెడ్ ఆఫీస్ లో ఈ నెల 13న క్యాష్ డిపాజిట్ మిషన్ అందుబాటులోకి తీసుకు రానున్నట్లు రామకృష్ణ తులసి తెలిపారు. అలాగే ఫోన్ పే గూగుల్ పే క్యూఆర్ కోడ్ వంటివి అందు బాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెల్పారు. బ్యాంకు సెక్రటరీ కె. స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఎక్కువ డిపాజిట్లు సేకరించడానికి, మరింత మందికి రుణాలు ఇవ్వడానికి వీలుగా వడ్డీ రేట్లు సవరించినట్లు ఆమె తెలిపారు. బ్యాంకు డైరెక్టర్లు మజ్జి నూకరత్నం, మార్గాని సురేష్, నక్కెళ్ళ బాబూరావు, పెంకె సురేష్ కుమార్, యర్రా ప్రసాద రావు, పతివాడ రమేష్ బాబు , రాయుడు గణేష్, వీణమ్ వెంకటేశ్వరరావు( బిల్డర్ చిన్న) గొర్రిపాటి లీలా గంగాధరరావు, వెంట్రపాటి సురేష్ ,తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## భారీగా బీర్ సీసాలు. ఆదికారులను అభినందించిన ఎస్ ఇ బి. సీఐ శివరామరాజు



అమలాపురం జనవరి 11 ప్రజాపాలన ప్రతినిధి. :అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బట్నివిల్లి రోడ్డు మార్గాన్న ఎస్ ఇ బి సీఐ శివరామరాజు ఆధ్వర్యంలో భారీగా మద్యం సీసాలను పట్టుకున్నారు. వివరాలలోకి వెళితే. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎస్ ఇ బి డిపార్ట్మెంట్ సంక్రాంతి సీజన్ సందర్భంగా బుదవారం అమలాపురం మండలం బట్నవిల్లి బైపాస్ రోడ్డు మార్గ మధ్యలో వాహనాలను తనిఖీ చేస్తుండగా, 42,738.రూపాయలు విలువ చేసే 271 బీరు సీసాలను, పట్టుకున్నారు. డిఎల్ 9 సి టీ 2574 నెంబర్ గల కారులో పాండిచ్చేరి యానం నుంచి పశ్చిమగోదావరి భీమవరం వైపు వెళుతున్న వాహనాన్ని అడ్డుకుని తనిఖీలు చెయ్యగా,అక్రమంగా తరలిస్తున్న మద్యన్ని సీఐ శివరామరాజు ఆధ్వర్యంలో పట్టుకున్నారు. పట్టబడిన నిందితులు ఇచ్చిన సమాచారము ప్రకారం. యువకులు వాటాల పాండురంగారావు ,చింతపల్లి బాలకృష్ణ, అనే పేరుగల ఇరువురు యువకులు మొగళ్ళతూరు, భీమవరం పట్టణ ప్రాంతాలు వారిగా వారిని గుర్తించి వారి పై కేసు నమోదు చేశారు. మరియు పట్టుబడిన వాహనాన్ని అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలివి గా మద్యంతో వెళ్లి తున్న వాహనాన్ని గుర్తించి మద్యాన్ని పట్టించిన ఎస్ ఇ బి సిబ్బంది శ్రీనివాస్, తాతారావులను,సీఐ శివరామరాజు అభినందించారు.

## వెనిగండ్ల ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు



గుడివాడ, ప్రజాపాలన, ప్రతినిది :టిడిపి నేతలను సమన్వయం చేసుకుంటూ వెనిగండ్ల ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెనిగండ్ల ఫౌండేషన్ చైర్మన్ వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ నియో జకవర్గం టిడిపి కార్యాలయంలో బుధవారం టిడిపి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 18వ తేదీ వేడుకలు నిర్వహణలో భాగస్వామ్యం కావాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆహ్వానించగా సానుకూలంగా ఆయన స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి రోజున అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని తెలిపారు. టిడిపి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి టిడిపి జెండాను కోరారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సీఐ సతీష్ ఎస్ఐ పండు దొర



నందిగామ జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణ పరిధిలోమధిర రోడ్లో ఏటి పట్టు గ్రామాల వద్ద ఆటో లలో పరిమితికి మించి కూలీలని రవాణా చేస్తున్నా ఆటోవాలాని ఆటోలు నిలి పివేసి కూలీలకు ఆటో డ్రైవర్ ల కు సిఐ సతీష్ ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చా రుఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కూలీలు కూడా మనుషులేనని ఆటో డ్రైవర్లు లాభాప్రేక్ష కోసం పరి మితికి మించి ఆటోలలో ఎక్కించుకోకూడదని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారుపొలం యజమానులు కూడా కూ లీల కోసం ఆటోలు పంపేటప్పుడు ఎన్ని ఆటోలు ప డతాయో అన్ని పంపాలని ఒకే ఆటోలో కూలీలను కు క్కకూడదని కూలీలను బట్టి ఆటోలు పంపాలని అన్నారుమొదటిసారిగా కౌన్సిలింగ్ ఇస్తున్నామని ఇంకో సారి పరిమితి కి మించి ఆటోలలో కూలీలను రవాణా చేస్తే ఆటో డ్రైవర్ల పై కేసులు నమోదు చేస్తామని అ దేవిధంగా కూలీల కోసం ఆటోలు పంపిన పొలం య జమానులపై కూడా కూడా చర్యలు తీసుకుంటా మ న్నారు ఈ కౌన్సిలింగ్ లో ఎస్ఐ పండుగ ఇతర పోలీ స్ సిబ్బంది పాల్గొన్నారు

## కోడి పందాలు, జూదంపై కఠిన చర్యలు



నరసాపురం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి ) : కోడిపందాలు, గుండాట, పేకాట తదితర జూద క్రీడలు ఆడిన, ఆడించినవారు శిక్షార్హులని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కోడి పందేల బరులకు స్థలాలు ఇచ్చిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ ఎస్ ఎం ఫాజిల్ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో కోడి పందేలు, జూద క్రీడల నిర్వహణను అడ్డుకునేందుకు మండలంలోని సీతారాంపురం, రుస్తుంబాద, ఎల్బీచర్ల, లక్ష్మనేశ్వరం గ్రామాల సచివాలయాలలో బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ అవగాహన సదసులలో పాల్గొన్న తహసిల్దార్ ఎస్ ఎం ఫాజిల్ గ్రామస్తులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ సిబ్బందికి కోడిపందాల నిర్వహణ, జూదంపై అవగాహన కల్పిస్తూ అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.






కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజవర్గం,కోడూరు మండలం లింగారెడ్డి పాలెం, గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాలలో ముగ్గుల పోటీలు, ఆటలపోటీలు ,పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉ పాధ్యాయులు తెలియపరచడమైనది.

## వివేకానంద విద్యాసంస్థల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. :జగ్గంపేటలో వివేకానంద విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రేపటి నుండి సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఈరోజే సంక్రాంతి సంబరాలు పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు. పిల్లలు రైతుల వేషధారణలతో, డూడూ బసవన్నను ఉరేగిస్తూ బసవన్నగా పిల్లలు ఏర్పడి, వివిధ వేషధారణలతో భారత దేశ సాంప్రదాయం ఉట్టి పడేలా కార్యక్రమాలు చేపట్టారు, భోగి మంట వేసి, గొబ్బియాల్లో పాటలతో పిల్లలు అలరించారు, పిల్లలు సంప్రదాయం ఉట్టిపడేలా వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఒమ్మి రఘురామ్ ఈ సందర్భంగా పిల్లలకు, తల్లిదండ్రులకు, మిత్రులు, శ్రేయోభిలాషులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, పండుగ విశిష్టతను, భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను, రైతు యొక్క ప్రాధాన్యతను, పాడి పంటల గురించి తెలియజేసారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, వివేకానంద సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(జనవరి11): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలంలో మర్రిచెట్టు పాలెం గ్రామంలో గల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆటలుపోటీలు, విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పరిశీలించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు.విద్యతో పాటు క్రీడలలో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు అప్పారావు, సత్యనారాయణ, రమాదేవి, సీతారావమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



జనవరి11 (ప్రజాపాలన ప్రతినిధి)స్థానిక రొంపిచర్ల మండలంలో మర్రిచెట్టు పాలెం గ్రామంలో గల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆటలుపోటీలు, విద్యార్దినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పరిశీలించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు.విద్యతో పాటు క్రీడలలో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, సత్యనారాయణ, రమాదేవి, సీతారావమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్పు పంపిణీ చేసిన శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట .జనవరి 11 (ప్రజా పాలన ప్రతినిధి)పల్నాడు రోడ్ లోని బాలికల ఉ న్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్పు పంపిణీ చేసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.బుధవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ ఎస్ఎస్ఎన్ కళాశాల రిటైర్డ్ కామర్స్ హెచ్ఓడి, వై సత్యనారాయణ వితరణతో ఈ 2018 నుండి ఈ సంవత్సరం వరకు ఈ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో అత్యధిక మార్కు సాధించిన విద్యార్థులకు మరియు ఈ సంవత్సరం ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన 13 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున స్కాలర్షిప్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకు మించిన ఐశ్వర్యం లేదని ప్రతి ఒక్క విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిగమించాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను విద్య పట్ల ప్రేరేపించడంలో భాగంగా బైజుస్ అధినేత ఆ సంస్థ ఏర్పాటు దాని డోనర్స్ తదితర వివరాలను విద్యార్థులకు తెలియజేశారు కాగా బైజూస్ యాప్ ద్వారా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబులలో నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులకు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం కోసం ఈ బైజ్యూస్ సంస్థ యాప్ ఉపయోగపడిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రచార సామగ్రిని ప్రారంభించిన శశాంక్ శేఖర్ రాయ్ మోర్త్ సిబ్బంది




పల్నాడు జిల్లా .నరసరావుపేట .జనవరి 11 (ప్రజా పాలన ప్రతినిధి)దేశవ్యాప్తంగా ప్రారంభమైన రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని మినిస్టరీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మారియూ హైవే ఆంధ్రప్రదేశ్ రీజినల్ కార్యలయమ్ లో ఆంధ్రప్రదేశ్ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్రచార సామాగ్రి కరపత్రాలు, స్టిక్కర్లు, బ్యానర్లు, ని ప్రారంభించారు, ఈ సందర్భంగా మోర్త్ సిబ్బంది శశాంక్ శేఖర్ రాయ్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాలు మేరకే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ వారోత్సవాలు ఈనెల పదకుండు నుండి పదిహేడు వరకు నిర్వహిస్తున్నము అని దీనిలో ముఖ్యంగా యన్. జి. ఓ సంస్థలు కి మొదటి ప్రాధాన్యత నిచ్చి ప్రచారం చేయాలని కోరారు అని పేర్కొన్నారు. మరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఒక మహిళ చే నిర్వహించే"రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ" గత తొమ్మిది సంవత్సరాలు గా ఈ కార్యక్రమాలు స్వచ్ఛంద ముగా నిర్వహించుచున్నారు అని వీరికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కజిల్లా లో రీజినల్ వర్కింగ్ కమిటీలు ఉన్నాయి అని పేర్కొన్నారు.ఈ రోడ్డు సేఫ్టీ వీక్ ప్రచార సామాగ్రి ప్రారంభోత్సవం లో యన్. జి. ఓ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ. రాష్ట్ర సలహా దారు పి. లక్ష్మీ భీమేష్, యన్.టి. ఆర్. జిల్లా రీజినల్ అధ్యక్షుడు బి. రామమోహారావు, మారియూ రాష్ట్ర కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర రావు, సాంబశివరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సేవలో ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు



శ్రీకాళహస్తి ప్రజాపాల ప్రతినిధి : ఏర్పేడు, జనవరి 11: ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు సేవ చేయడంలో ట్రస్ట్ ప్రతి ఏటా సేవలను విస్తృత పరుస్తోంది. 2007వ సంవత్సరం నుంచి ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . పాపా నాయుడుపేట కేంద్రంగా ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు పాపా నాయుడు పేట తోపాటు మరికొన్ని ప్రదేశాలలో కూడా ట్రస్టు సేవలు అందించింది. తాము పది రూపాయలు సేవ చేస్తే వంద చేశామనిచెప్పుకునే ఈ రోజుల్లో 14 ఏళ్లుగా పేదలకు సేవ చేస్తూప్రచారానికి దూరంగా రెండు కుటుంబాల వారు సేవలందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ఏర్పేడు మండలపాపానాయుడుపేటకు చెందిన మాజీ సర్పంచ్ తంబాసుబ్రమణ్యం, మేకలత్తూరు చంద్ర శేఖర్ అలియాస్ ఎస్ఎస్ చంద్ర కుటుంబాలు ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తంబా సుబ్రహ్మణ్యం ఎస్ ఎస్ చంద్ర ల కుటుంబాలు14 సంవత్సరాల పైగా నిరుపేదలకు తమ వంతు సాయంఅందిస్తున్నారు. ఏర్పేడు మండల మర్రి మంద గ్రామంలోవున్న ఎస్ఎస్ కుటుంబాల పొలంలో వృద్ధులకు మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం (ఎస్ఎస్) మేకలత్తూరు చంద్రశేఖర్ 2007 నుండిదుస్తులు ప్రతి ఏటా అందిస్తున్నారు. ఇందులో భాగంగాబుధవారం నాడు భోజనాలు ఏర్పాటు చేవారు. వన భోజనాలలోపేదలతోపాటు కలిసి భోజనం చేశారు. అనంతరం 70 మంది వృద్ధ మహిళలకు దుప్పటి, చీర, రవికెలతో పాటు దక్షిణ, మగవారికి దుప్పటి, పంచె, టవలు, దక్షిణఅందించారు. వీటితోపాటు ప్రత్యేకంగా సోపులు టూత్ పేస్టులు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు .తమకు 14 సంవత్సరాలుగా తంబా సుబ్రమణ్యం,మేకలత్తూరు చంద్రల కుటంబాలు చేస్తున్న సేవలను వృద్దుల కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపా నాయుడుపేట సర్పంచ్ మేకలత్తూరు లలితా కరుణాకర్, మేకలత్తూరు కరుణాకర్, మేకలత్తూరు కుమార్, ఈఓపిఆర్డి బాలసుబ్రమణ్యం రెడ్డి, మేకలతూరు తేజ, రాష్ట్రీయ సేవా సమితి సిబ్బంది అన్నా దొరై , ఎస్ వి ఫైనాన్స్ అధినేత రోశయ్య ,రిటైర్డ్ హెడ్మాస్టర్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు హ్యాపీ చిల్డ్రన్ పబ్లిక్ స్కూల్లో ముందుగా వచ్చిన సంక్రాంతి సందడి



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.జనవరి 11 జగ్గంపేట మండలంజగ్గంపేట మండలం కొత్తూరు గ్రామంలోహ్యాపీ చిల్డ్రన్స్ పబ్లిక్ స్కూల్లో.....వారి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులు భోగిమంటల చుట్టూ ఆటపాటలతోఅచ్చ తెలుగు ఆడపడుచుల వలె సాంప్రదాయపద్ధంగా అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు తయారు చేసిన ఆంధ్రా పిండి వంటలతో ఫుడ్ ఫెస్టివల్, పెట్టి వారు తయారు చేసిన వంటలను తహశీల్దార్ బూసి శ్రీదేవి, మరియు..... రుచి చూసి అందరిని అభినందించారు,విద్యార్థులు సంప్రదాయ బద్దంగా హరిదాసు, రైతన్న ఇలాంటి వేషధారణతో చిన్నారులు ఆకట్టుకోగా, వచ్చిన నాయకులు మరియు అధికారులు పిల్లల యొక్క గాలిపటాలతో అక్కడి వాతావరణం సందడిగా మారుమోగునది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మడగల్ల పెద్దకాపు నకిరెడ్డి పెద్దకాపు కృష్ణార్జున విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్వరాంధ్ర కళాశాలలో ఉమెన్స్ ఫెస్ట్




నరసాపురం జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బుధవారం ఐఈఈఈ ఉ మెన్ ఇన్ ఇంజనీరింగ్ (డబ్ల్యూఐఈ) ఎఫినిటీగ్రూప్ ఆధ్వర్యంలో పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. ఉమెన్ ఎంపర్ మెంట్ అనే అంశంపై వక్తృత్వ పోటీలు, పోస్టర్ ప్రజంటేషన్, క్రాఫ్ట్ డిజన్, ఫైర్ లెస్ కుకింగ్ వంటి వివిధ పోటీలను నిర్వహించారు. అనంతరం ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కొండవీటి సత్యనారాయణ, ట్రెజరర్ కె.వి. స్వామి, డైరక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సురేష్ కుమార్, అడ్వయిజర్ మధు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## డయాలసిస్ రోగులకు నాయకర్ పరామర్శ



నరసాపురం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణ స్థలంలో నిర్వహించనున్న యువశక్తి కార్యక్రమ ప్రచారంలో పాల్గొనేందుకు శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ బుధవారం శ్రీకాకుళం జిల్లా పలాసలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ వార్డులో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని, వారికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకర్ వెంట నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు బందెల రవీంద్ర, తోట నాని, వనమాల శ్రీను, పులపర్తి రాంబాబు, గాడి వాసు, యర్రంశెట్టి మధు, వాటాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



పొన్నూరు జనవరి 11( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణంలోని 25వ వార్డులో 14వ ఆర్థి క సంఘం నిధులతో నూతన సిమెంట్ డ్రైన్ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే కిలారి రోశయ్య మున్సిపల్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ అభివృద్ధిలో భాగంగా 25వ వార్డులోని ప్రధాన డ్రైన్లు నిర్మాణం 50 లక్షల రూపాయలతో నిర్మించేందుకు శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ హసీనా, వైసీపీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన క్యాలెండర్ ను ఆవిష్కరించిన కృష్ణా జిల్లా కలెక్టర్..



మచిలీపట్నం కలెక్టరేట్ : జనవరి 11 : ప్రజాపాలన :వార్తల్లో సంచలనం సృష్టిస్తూ ప్రత్యేక గుర్తంపును తెచ్చుకున్న ప్రజాపాలన తెలుగు దిన పత్రిక 2023 క్యాలెండర్ ను బుధవారం కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజాపాలన, స్నేహ టీవీ 2023 క్యాలెండర్ ను రంజిత్ భాష తన కార్యాలయం లో ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళుతూ ప్రజా పక్షాన నిలబడి నటువంటి దినపత్రిక యాజమాన్యానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే పత్రికారంగం లో ప్రజలకు ఎనలేని సేవ చేయాలని నిరంతరం పరితపిస్తూ వార్తల సేకరిస్తున్న ప్రజా పాలన మునుముందు విజయ శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఏపీ డబ్ల్యూ జే అధ్యక్షుడు సి హెచ్. రమేష్ , వార్తప్రభ స్టాఫ్ రిపోర్టర్ బత్తుల రామకృష్ణ, ఎన్ టివి రిపోర్టర్ గణేష్ కుమారులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పాఠశాలలో సంక్రాతి సంబరాలు



తిరుపతి,:స్థానిక భైరాగి పట్టడం వుండే రవీంద్ర భారతి పాఠశాలలో - బుధ వారం రోజున ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాలల సిన్సిపాల్ గారు మాట్లాడుతూ. విద్యార్థులను సంతతులు యొక్క ప్రాముఖ్యతను, సంస్కృతిని, ఆచారాలను తెలియజేసే సందర్భంగా ముందస్తు సంక్రాంతి సందర ను నిర్వహించమన్నారు. సంక్రాంతి పండగ ప్రధానంగా అన్నారు. భోగి పండగ నాడు చిన్న పిల్లల తలలపైన రేగుపళ్ళు చెరకు ముక్కలు పోసి ఆశ్వీర్వదిస్తారు. రెండవ రోజు, మూడవ పెద్దలను స్మరించుకుంటాన్నారు. రంగు రంగుల అవుల అలకరించి పశువులను ఊరేగింపుగా తీసుకెళ్లారన్నారు. పాఠశాలలో విద్యార్థులు నీటకాలు మరియుదీక్ష లు ప్రదర్శించి, అందరినీ ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో యుగేష్ గారు ప్రసాద్ గారు మేనేజర్ వీరేంద్ర మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ కోట రాఘవయ్య విద్యా సంస్థలలో సంక్రాంతి సంబరాలు



ప్రజా పాలన కృష్ణాజిల్లా నియోజకవర్గం కోడూరు మండలం లో ని శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటినాయి బొమ్మల కొలువు హరిదాసులు గోపికమ్మలు గోపాలకృష్ణుడు వేషాలలో చిన్నారులు ఆలదించినారు చిన్నారులకు భోగి పళ్ళు పోయుట భోగి మంటలు వేయుట పతంగులను ఎగరవేయుట మొదలైన సంక్రాంతి సాంప్రదాయ క్రీడలను పిల్లలకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ శ్రీ కోట వెంకటేశ్వర గారు గౌరవ సలహాదారు శ్రీ కోట వెంకట సుబ్బారావు గారు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి దేవన బోయిన కరుణ గారు జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం గారు రవితేజ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ పివి కృష్ణారావు గారు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు .

# వైభవంగా బండారు పుట్టినరోజు వేడుకలు




నరసాపురం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) : మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు పుట్టినరోజు సందర్భంగా బుధవారం స్థానిక రాయపేటలోని ఆయన నివాసంలో ఆయన జన్మదిన వేడుకలను అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు చేసిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా నియోజకవర్గంలోని పలువురు రాజకీయ ప్రముఖులు, డాక్టర్లు, వివిధసంఘాల నేతలు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై మాధవనాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకులను మాధవనాయుడు కట్ చేసి అభిమానులకు తినిపించి జన్మదిన సంతోషాన్ని అందరితో పంచుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా బండారు యువత ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజోలు మాజీ శాసనసభ్యులు గొల్లపల్లి సూర్యారావు, సిపిఎం నేత నెక్కంటి సుబ్బారావు, అడబాల రమణ, నియోజవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడంలోనే తృప్తి



భీమవరం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) :పేదలకు సేవ చేయడంలోనే తృప్తి ఉందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని12 వ వార్డు బ్రిడ్జిపేట శివారులో నిర్మించిన రాట్నాల సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తిబాబు పేదలకు సేవ చేసేందుకు ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సత్తిబాబును అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, చిన్నమిల్లి వెంకటరాయుడు, కొట్టి కుటుంబరావు, చెలంకూరి సత్యనారాయ (సివి), రాట్నాల సత్యనారాయణ, అడపా బాబ్జి, కొండేటి సుధాకర్, పోతుల యేసు, దాయం ప్రకాష్, వేటూరి వెంకటరాజు, కర్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష విరాళం అందించిన జుత్తిగ నాగరాజు



ఉండి, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిర్వహించనున్న యువశక్తి కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీకాకుళం చేరుకున్న ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు యువశక్తి కార్యక్రమం నిర్వహణ కొరకు లక్ష రూపాయల విరాళాన్ని బుధవారం జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ నాయకుడు కొణిదెల నాగబాబులకు అందజేశారు. ఈ సందర్భంగా జుట్టుగా నాగరాజును నాదెండ్ల మనోహర్, కొణిదెల నాగబాబులు అభినందించారు.

# ఈస్టిండియా కంపెనీ పునాదులను కదలించిన వీరుడు వడ్డే ఓబన్న

మచిలీపట్నం : జనవరి 11 : ప్రజాపాలన :రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న. మచిలీపట్నం బుధవారం వడ్డే ఓబన్న 216 వ జయంతి ని పురస్కరించుకొని బలరాముని పేట వడ్డెర యువత యోధునకు ఘనంగా నివాళులర్పించారు. మొదటగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన సంచార జాతి ముద్దుబిడ్డ వడ్డె ఓబన్న. ఆయన బలిదానం, ప్రాణత్యాగం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడలని అన్నారు మొదటి స్వాతంత్ర్య సమరయోధుని విగ్రహాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కడప జిల్లా పాఠ్య పుస్తకాలలో వడ్డె ఓబన్న గురించి ఉన్న చరిత్ర భారతదేశంలో అన్ని విద్యా తరగతులలో ఏర్పాటు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నత,ఇంటర్, డిగ్రీ తరగతులలో అన్ని పాఠ్యపుస్తకాల లో మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుల గురించి లిఖించి భావితరాలకు స్వాతంత్ర సమర యోధుల స్ఫూర్తి నింపి జాతీయతా స్ఫూర్తి కలిగించాలి.నేపథ్యం బ్రిటిష్ ఈస్ట్ ఇండియా ఆధీనంలో ఉన్న భారతదేశంలో, రేనాటి పాలేగాళ్లకు కుంఫనీ(ఈస్ట్ ఇండియా కంపెనీని రేనాడులో అలా పిలిచే వారు) కు తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి. 1846 బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన రాయలసీమ ప్రాంత సర్వ సైన్యాధ్యక్షుడు ఓబన్న. ఒడ్డెర్లు, చెంచులు,గిరిజనులు బోయలను సైన్యంగా ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కుడి భుజంగా నడిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు మొదటి తరం భారత ప్రజలకు స్వాతంత్ర్య కాంక్ష రగిలించి బోయలు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు వడ్డే ఓబన్న.కనీసం ఇప్పుడైనా స్వాతంత్ర్య వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు ప్రభుత్వం ఇవ్వాలని, ఆయన విగ్రహాలు ప్రతి నగరాలలో ఏర్పాటు చేయాలని సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావిస్తున్నారు. సంచార జాతి స్వతంత్ర వీరుడి, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దేవుడు, వడ్డెర జాతి ముద్దు బిడ్డ జయంతి వేడుకల్లో ఆయన త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

# కరగ్రహారం లే అవుట్

## మెరక పనులకు గ్రామస్థులు సహకరించాలి



మచిలీపట్నం కలెక్టరేట్ : జనవరి 11 : ప్రజాపాలన :నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన కరగ్రహారం జగనన్న లే అవుట్ మెరక చేయడానికి బే ఆఫ్ బెంగాల్ ల్యాండ్ (ప్రభుత్వ భూమి) నుండి దిబ్బలుగా ఉన్న మట్టితరలించి మెరక చేయడానికి ఉపయోగించడం జరుగుతున్నదని బందరు తహసిల్దారుడి. సునీల్ బాబు తెలిపారు.బుధవారం బందరు మండలం తపసిపూడి గ్రామం వద్ద బే ఆఫ్ బెంగాల్ ల్యాండ్(ప్రభుత్వ భూమి) నందు దిబ్బలుగా ఉన్న మట్టి తరలించే పనులు తహసిల్దారు రెవెన్యూ,పోలీస్ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూకొంత మంది కొంత మంది జనసేన జెండాలతో వచ్చి వాటర్ రావచ్చనే భయంతో మట్టి తరలింపు పనులు అపారని, వారికి వాస్తవాలు వివరించడం జరిగిందని, పనులు తిరిగిప్రారంభించడం జరిగిందన్నారు.గ్రామానికి చాలా దూరంగా ఉన్న దిబ్బలుగా ఉన్న ప్రాంతంలోనే మట్టితరలించడం జరుగుచున్నదని అన్నారు. పోర్టు అభివృద్ధి కోసం డ్రెడ్జింగ్ చేసేటప్పుడువచ్చే మట్టితో గుంటలు తిరిగి పూడ్చే చర్యలు తీసుకోనేలా గుత్తేదారులకు చెప్పడంజరుగుతుందన్నారు. ఎవరికైన అభ్యంతరాలు ఉంటే తహసిల్దారు కార్యాలయంలోసంప్రదించి తమ అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చుని, అంతేగాని పనులు ఆపకూడదనిఅన్నారు. మంచి పని కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు సహకరించి పేదలు వారికిచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

# చిరు వ్యాపారులకు జగనన్న తోడు: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ : జనవరి 11 : ప్రజాపాలన వడ్డీలేని రుణాలను అందిస్తూ చిరు వ్యాపారుల ఉపాధికి జగనన్న తోడు పథకం అండగానిలబడుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు.తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి చిరు వ్యాపారులు, సాంప్రదాయ వృత్తిదారులకు జగనన్న తోడు పథకం 6వ విడతద్వారా రూ. 10 వేల వరకు ఆర్థిక సహాయం, అదే విధంగా గతంలో బ్యాంకుల నుండి రుణాలు పొందినవారికి వారి బ్యాంకు ఖాతాల్లో వడ్డీ జమచేసే కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాషా వర్చువల్గా పాల్గొన్నారు. పూర్తి వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికీ రూ. 10 వేలచొప్పున జిల్లాలో ఇప్పటి వరకు 56,253 మంది లబ్దిదారులకు రూ.57.27 కోట్లను 5 విడతలుగా మంజూరుచేసింది. మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో 3,997 మంది లబ్దిదారులకు రూ.11.15 లక్షలు, అవనిగడ్డనియోజకవర్గం 4,676 మంది లబ్దిదారులకు రూ. 10.10 లక్షలు, గన్నవరం నియోజకవర్గం 3,761 మందిలబ్దిదారులకు రూ.9.97 లక్షలు, గుడివాడ నియోజకవర్గం 3,060 మంది లబ్దిదారులకు రూ.7.25 లక్షలు,పామర్రు నియోజకవర్గం 6,279 మంది లబ్దిదారులకు రూ.15.33 లక్షలు, పెడన నియోజకవర్గం 4,192 మంది లబ్దిదారులకు రూ.10.23 లక్షలు, పెనమలూరు నియోజకవర్గంలో 5,085 మంది లబ్దిదారులకురూ.11.54 లక్షలు కలిపి మొత్తం 31,050 మంది లబ్దిదారులకు రూ.75.58 లక్షల వడ్డీ రాయితీని రాష్ట్రప్రభుత్వం జమ చేసింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్తకళాకారులు,సాంప్రదాయ చేతి వృత్తుల వారికి అండగా ఉంటూ వారి ఉపాధికి ఊతమిస్తూ ఆర్థికంగా బలపడేలా, పూర్తివడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రుణాన్ని అందిస్తూ జగనన్నతోడు పథకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారికి అండగా ఉంటున్నారని అన్నారు.లబ్దిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి 6 నెలలకు ఒకసారి నేరుగా లబ్దిదారుల బ్యాంకుఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వమే జమ చేస్తుందని, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి నిత్యం మూలధనంఅందుబాటులో ఉండే విధంగా ఏ ఏడాదికి ఆ ఏడాది రుణాలు మొత్తాన్ని పెంచుతూ బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణాలను అందిస్తామన్నారు. అర్హత ఉన్న వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుచేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ పిఎస్ఆర్.ప్రసాద్, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్‌చంద్రయ్య, ఇతర అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గం లోని మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ప్రత్యేకమైన చట్టం చేసి, యాప్ సృష్టించటం ద్వారా క్షణాలలో మహిళలను రక్షించిన ఘనత డైనమిక్ సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. దిశా చట్టం, దిశా యాప్ లు బాలికల మహిళల రక్షణ కవచంగా ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. పోలీసు సహోదరులకు వారాంతపు సెలవులు ఒక్క ఏపీలోనే అమలవుతున్నట్లు తెలిపారు. పారదర్శకంగా పరిరక్షించేందుకుగాను అన్ని పోలీస్ స్టేషన్లను అనుసంధానం చేస్తున్నట్లుగా తెలియజేశారు. ప్రజల పరిరక్షణ, శాంతి భద్రతల రక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ లకు సర్వహంగులను అందిస్తున్నట్లుగా వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ కొనసాగింపులో అవిశ్రాంతంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సామాన్య ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజీ పాలరాజ్, ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ అంకబాబు, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వివిఎస్ఎన్ మూర్తి, ఆగిరిపల్లి ఎస్సై నంబూరి చంటిబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ, పట్టణ ఎస్ఐ శివ నారాయణ, వెంకటేష్, పోలీసు సిబ్బంది, అధికారులు, అభిమానులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) :మండలంలోని తాడేరు గ్రామంలో ఇటీవల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు పోలీసుల సూచన మేరకు వైసిపి నాయకులు నామన మహేష్, మట్టా ఏసులు సుమారు రెండు లక్షల ఖర్చుతో గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న దొంగతనాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారని ఈ దొంగతనాలను నివారించేందుకు తమ పార్టీ నాయకులు మహేష్, ఏసులు వారి సొంత డబ్బుతో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. రూరల్ ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టడంలో భాగంగా గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. తాడేరు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మహేష్, ఏసులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ కోమటి రాంబాబు, వైసీపీ నాయకులు కొట్టి కుటుంబరావు, తిరుమాని ధనుంజయ, కర్రి పాపారాయుడు, నామన నాని తదితరులు పాల్గొన్నారు.

# ద్రోణ పబ్లిక్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు



ప్రజా పాలన జనవరి 11 గోకవరం గోకరంలో ద్రోణ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ కంచి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు డాన్సులు విద్యార్థుల తల్లిదండ్రులు ముగ్గుల పోటీలు మ్యూజికల్ చైర్స్ వంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ సంబరాలకు గౌరవనీయులు దాసరి తమ్మన్న దొర.ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు. స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ వరసల కుమారి ప్రసాద్. ..స్కూల్ పిల్లల తల్లిదండ్రులు. స్కూల్ హెడ్ మాస్టారు రాకేష్ కుమార్ ఏవో మణిమాల ఉపాధ్యాయ బృందంమహాలక్ష్మి. కుమారి.మహావీర్. లక్ష్మి.స్వామి.భానుప్రకాష్. చాహిన.సుజాత. భారతి.భువన భాగ్య హర్ష.నాగేశ్వరరావు సంధ్య.విష్ణు ఈ సంక్రాంతి సంబరాలు అందరూ పాల్గొని విజయవంతం చేసినారు.

# దివ్య విద్యా సంస్థలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



రాజానగరం: ప్రజా పాలన ప్రతినిధి:దివ్య విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. భోగి మంటలు, హరిదాసుల హరినామ సంకీర్తన, గంగిరెద్దుల విన్యాసాలు, కోలాటం, గాలిపటాలు, ముగ్గుల పోటీలతో విద్యార్థుల కోలాహలం మధ్య పల్లె వాతావరణం ప్రతిబింబించింది. భోగి,సంక్రాంతి మూడు రోజుల ముందే వచ్చింది.ఈ సందర్భంగా దివ్య విద్యా సంస్థల చైర్మన్ బర్ల సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రజలు ఆరోగ్య పరంగా ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆ కష్టాలన్ని ఈ భోగి మంటల్లో కలిపేస్తున్నామని, ఈ 2023 సంవత్సరం అందరికి శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను,స్టాఫ్ ను ఆయన అభినందించారు.కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్, సుబ్బలక్ష్మి, డైరెక్టర్ బర్ల విజయ్, ప్రిన్సిపల్ రామచంద్రరావు, ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకట్,తెలుగు టీచర్ ఝాన్సీబాయ్,రవి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# గెట్ రెడీ.. టైటానిక్ మళ్లీ వస్తుంది..!




సినిమాలు చూసే ప్రతి ఒక్కరు టైటానిక్ సినిమా చూసి ఉంటారు. 1997 లో జేమ్స్ కామెరాన్ డైరెక్ట్ చేసిన టైటానిక్ అప్పట్లో సంచలన విజయం అందుకుంది.


ఓ అద్భుతమైన ప్రేమ కావ్యంగా టైటానిక్ తెలుగు రెండు రాష్ట్రాల్లో కూడా అద్భుతమైన వసూళ్లను రాబట్టింది.ఓ హాలీవుడ్ సినిమా టాలీవుడ్ పై ప్రభావం చూపించింది అంటే అది టైటానిక్ సినిమానే అని చెప్పొచ్చు. ఆ సినిమా రిలీజ్ అయిన టైం లో స్ట్రైట్ తెలుగు సినిమాలకు పోటీగా టైటానిక్ ఆడిందంటే ఆ సినిమా ఎంత ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిందో తెలిసిందే. టైటానిక్ సినిమాతోనే లియోనార్డో డికాప్రియో కేట్ విన్ స్లెట్ లకు భారీ క్రేజ్ ఏర్పడింది.ఆ తర్వాత వారిద్దరు వరుస హాలీవుడ్ సినిమాలతో అదరగొట్టారు. ముఖ్యంగా టైటానిక్ సినిమాలో కేట్ అందాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఒక సీన్ లో ఆమె ఒంటి మీద నూలుపోగు లేకుండా నటించడం అప్పట్లో ఒక సెన్సేషన్ గా మారింది. ఎన్నో అరుదైన రికార్డులు సాధించిన టైటానిక్ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించడానికి వస్తుంది. అవును టైటానిక్ 4%ఖ% ప్రింట్ రీ రిలీజ్ చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా టైటానిక్ రీ రిలీజ్ ఉండబోతుందని తెలుస్తుంది. అయితే మన హీరోల సినిమాల్లో ఒకటి రెండు రోజులు కాకుండా టైటానిక్ ను మళ్లీ సరికొత్త హంగులతో రీ రిలీజ్ చేస్తున్నారు. ఫిబ్రవర్ 10న టైటానిక్ 4%ఖ% వర్షన్ 3డిలో అందుబాటులో ఉ ంటుంది.ఈ సినిమా 3డి వెర్షన్ ప్రేక్షకులను మరింత ఎంటర్టైన్ చేస్తుందని అంటున్నారు. జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి టైటానిక్.. రీసెంట్ గా అవతార్ 2 తో మరోసారి తన సత్తా చాటిన జేమ్స్ కామెరాన్ టైటానిక్ రీ రిలీజ్ తో మళ్లీ వార్తల్లో ఉండనున్నారు. టైటానిక్ సినిమా రీ రిలీజ్ అనగానే ఆ సినిమా చూసిన అప్పటి యూత్ ఆడియన్స్ కూడా మళ్లీ ఆ సినిమాను థియేటర్ లో చూడాలని ఉత్సాహ పడుతున్నారు. ఓ విధంగా చెప్పాలంటే టైటానిక్ రీ రిలీజ్ కు ఇది పర్ఫెక్ట్ టైం అని చెప్పొచ్చు. వరల్డ్ వైడ్ సినీ లవర్స్ అందరికి మరోసారి టైటానిక్ సినిమా అలరించనుంది.

## గోల్డెన్ గ్లోబ్ వేడుకలో భారత సాంప్రదాయ కట్టు బొట్టు చూపిన ఆర్ఆర్ఆర్ టీమ్



సినీ ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురు చూసిన గోల్డెన్ గ్లోబ్ అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు సినీ ప్రేక్షకులతో పాటు దేశ వ్యాప్తంగా సినీ ప్రేమికులు కోరుకున్నట్లుగా ఆర్ఆర్ఆర్ నాటు సాంగ్ కి బెస్ట్ ఒరిజినల్ కేటగిరీలో అవార్డు దక్కింది. కీరవాణి ఈ అవార్డును దక్కించుకున్నారు. ఈ అవార్డు వేడుకకు రాజమౌళి.. కీరవాణి.. రామ్ చరణ్.. ఎన్టీఆర్ లు సతీ సమేతంగా హాజరు అయ్యారు. వీరంతా కూడా సాంప్రదాయ భారతీయ కట్టుబొట్టులో కనిపించడం అందరిని ఆశ్చర్యపర్చింది. ముఖ్యంగా రాజమౌళి డ్రస్ అంతర్జాతీయ వేడుక లో పాల్గొన్న హాలీవుడ్ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిందని అంతా మాట్లాడుకుంటున్నారు.రామ్ చరణ్ మరియు ఉపాసన కూడా చాలా కూల్ అండ్ ట్రెడీషనల్ లుక్ లో సందడి చేశారు. ముఖ్యంగా ఉపాసన చీర కట్టుతో అందరిని ఆకట్టుకుంది. రమా రాజమౌళి మరియు వల్లి గార్లు కూడా చీర కట్టులో సందడి చేశారు. కీరవాణి నల్లటి సాంప్రదాయ కాస్ట్యూమ్స్ లో కనిపించారు.మొత్తానికి గోల్డెన్ గ్లోబ్ వేడుకలో ఆర్ఆర్ఆర్ టీమ్ భారతీయ సాంప్రదాయ కట్టుబొట్టులో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. కీరవాణికి అవార్డును ప్రకటించిన వెంటనే యూనిట్ సభ్యులు అంతా కూడా గట్టిగా కేకలు పెడుతూ చప్పట్లు కొట్టారు.

## సూపర్ హిట్ సినిమాకు థర్డ్ సీక్వెల్ వస్తుందట..!



బాలీవుడ్ లో అన్ని రకాల ఆడియన్స్ ఉంటారు. అయితే అక్కడ హారర్ సినిమాలను ఎంజాయ్ చేసే వారి సంఖ్య ఎక్కువ. అది కనిపెట్టిన ప్రియదర్శన్ భూల్ భూలయా అనే సినిమా తెరకెక్కించారు. 2007లో వచ్చిన ఈ సినిమా బీ టౌన్ ఆడియన్స్ కు ఒక మంచి హారర్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వడంతో సినిమాను సూపర్ హిట్ చేశారు. అక్షయ్ కుమార్ విద్యా బాలన్ లీడ్ రోల్స్ లో నటించిన భూల్ భూలయా మూవీ అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. 2007లో వచ్చిన ఈ సినిమాకు సీక్వెల్ గా భూల్ భూలయా 2 సినిమా తీశారు.2022లో వచ్చిన ఈ సీక్వెల్ మూవీ పాండమిక్ తర్వాత సూపర్ హిట్ గా నిలిచింది. భూల్ భూలయా 2 సినిమాలో కార్తీక్ ఆర్యన్ హీరోగా నటించగా కియరా అద్వాని టబు నటించారు.ఇక భూల్ భూలయా 2 కూడా హిట్ అవడంతో భూల్ భూలయా 3 కి రంగం సిద్ధం చేస్తున్నారు మేకర్స్. భూల్ భూలయా 3 త్వరలో సెట్స్ మీదకు వెళ్తుంది. ఈ సినిమాకు ఒక అద్భుతమైన యూనిక్ స్టోరీ కుదిరిందని అన్నారు దర్శక నిర్మాతలు.భూల్ భూలయా 3 సినిమాలో కూడా కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తాడని తెలుస్తుంది. నిర్మాత భూషణ్ కుమార్ భూల్ భూలయా 3 సినిమాను ఈ ఏడాదే పూర్తి చేయాలని చూస్తున్నారు.హార్రర్ జానర్ లో ఆడియన్స్ కు మంచి థ్రిల్ ఇవ్వగలితే చాలు సినిమా సూపర్ హిట్ అయినట్టే లెక్క. ఈ విషయంలో భూల్ భూలయా 1 భూల్ భూలయా 2 సక్సెస్ అయ్యాయి.ఇక ఈ సినిమాకు థర్డ్ సీక్వెల్ కూడా ప్రేక్షకులను మెప్పించేలా సిద్ధం చేస్తున్నారు. కార్తీక్ ఆర్యన్ ఈ సినిమాతో మరోసారి ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయాలని చూస్తున్నారు.

## మంచి ఛాన్స్ మిస్ చేసుకున్న తెగింపు..!



తెలుగులో ఈ సినిమా ఆశించిన స్థాయిలో అయితే రెస్పాన్స్ తెచుకోలేదని అనిపిస్తుంది. తెగింపు ఎలా ఉంది.. సినిమాను కొన్న తెలుగు నిర్మాతలు సేఫా కాదా అన్నది తెలియాలంటే ప్లీజ్ వెయిట్ ఫర్ తుపాకి రివ్యూ.


కోలీవుడ్ యాక్షన్ హీరో అజిత్ తన ప్రతి సినిమా తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. ఎలాగు సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తుంటారు కదా తెలుగు డబ్ వర్షన్ కూడా రిలీజ్ చేస్తే పోలా అన్న ఆలోచన తప్ప తెలుగు మార్కెట్ ని క్యాష్ చేసుకోవాలన్న ఆలోచన అజిత్ కు ఏమాత్రం లేదు. అలా ఎందుకు అంటే అలాంటి ఆలోచన ఉంటే తెలుగులో రిలీజ్ అవుతున్న సినిమాలకు తను ప్రమోట్ చేసేవాడు. కానీ అజిత్ అలా చేయడు.. చేయట్లేదు కూడా.అజిత్ లేటెస్ట్ మూవీ తునివు తెలుగులో తెగింపుగా రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు అదే సీన్ రిపీట్ అవుతుంది. ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు తెలుగులో మంచి థియేటర్లు దొరికాయి. ఈ ఏడాది సంక్రాంతి సీజన్ లో మొదట రిలీజ్ అవుతున్న సినిమాగా తెగింపు వచ్చింది. అయితే సినిమాకు ఆడియన్స్ నుంచి అనుకున్నంత రెస్పాన్స్ అయితే లేదని చెప్పొచ్చు. సినిమా ఆల్రెడీ ప్రీమియర్స్ పడగా టాక్ కూడా పెద్దగా ఏమి లేదు.బుక్ మై షో లో తెగింపు సినిమాకు కేవలం 10 శాతం బుకింగ్స్ కూడా లేకపోవడం చూస్తుంటే తెలుగులో అజిత్ గ్రాఫ్ ఎలా పడిపోయిందో అర్ధం చేసుకోవచ్చు. సినిమాను ఏదో మొక్కుబడిగా రిలీజ్ చేయకుండా మంచి ప్రమోషన్స్ చేస్తే ఏమన్నా ఆడియన్స్ కి రీచ్ అవుతుంది. అసలు కొంతమంది ఆడియన్స్ కు అజిత్ తెగింపు సినిమా రిలీజ్ అవుతున్న విషయం కూడా తెలియదు. ఒకప్పుడు అజిత్ తన డబ్బింగ్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను కూడా మెప్పించారు.కానీ రాను రాను తన సినిమాలన్నీ ఒకే రకంగా ఉ ండటం. యాక్షన్ సినిమాలకే ఎక్కువ ప్రిఫరెన్స్ ఇవ్వడం లాంటివి తెలుగు ఆడియన్స్ ను రుచించట్లేదు. లేటెస్ట్ గా వచ్చిన తెగింపు సినిమాలో కూడా యాక్షన్ పార్ట్ ఎక్కువైందని తెలుస్తుంది. అయితే కోలీవుడ్ లో అజిత్ కు ఉన్న ఫాలోయింగ్ కు ఎక్కడ సినిమా వర్క్ అవుట్ అవుతుందేమో కానీ

## వేర్ ఈజ్ థమన్.. ఫ్యాన్స్ వెయిటింగ్ ఇక్కడ..!



నేషనల్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ థమన్ ఈ సంక్రాంతికి రెండు భారీ సినిమాలకు సంగీతం అందించాడు. అందులో ఒకటి బాలయ్య బాబు వీర సింహా రెడ్డి కాగా.. మరొకటి దళపతి విజయ్ వారిసు. ఒకటి తెలుగు.. మరోటి తమిళ్ ఇలా రెండు సంక్రాంతి రిలీజ్ లు పెట్టడంతో వాటి మ్యూజిక్ విషయంలో థమన్ బిజీ బిజీ అయ్యాడు. వారిసు వర్క్ ముగియగా.. వీర సింహారెడ్డి సినిమాకు ఇంకా చిన్న చిన్న మ్యూజిక్ సెట్ చేస్తున్నారట. అందుకే థమన్ వీర సింహా రెడ్డి ఈవెంట్స్ లో ఎక్కడ కనిపించలేదు.చెన్నైలో జరిగిన విజయ్ వారిసు ఆడియో ఈవెంట్ లో పాల్గొన్న థమన్.. ఒంగోలులో జరిగిన వీర సింహా రెడ్డి ఈవెంట్ కి దుమ్మా కొట్టాడు. అయితే తన మ్యూజిక్ స్టూడియో చెన్నైలో ఉ ండటం వల్లే థమన్ వారిసు ఈవెంట్ కు అటెండ్ కాగలిగాడు. వీర సింహా రెడ్డి ఈవెంట్ కు రావడం కుదరలేదు. అదీగాక వీర సింహా రెడ్డి మాస్ మొగుడు సాంగ్ రిలీజ్ టైం లో ఇచ్చిన ప్రెస్ మీట్ లో కూడా థమన్ అటెండ్ అవలేదు. వీర సింహా రెడ్డి కోసం థమన్ చాలా ఫోకస్ గా పనిచేస్తున్నట్టు తెలుస్తుంది. అందుకే సినిమా ఈవెంట్స్ అన్నిటినీ మిస్ అవుతున్నాడు.ఈవెంట్ లో మైక్ పట్టుకుని సినిమా గురించి మాట్లాడటం కాదు తన మ్యూజిక్ తో మాట్లాడేలా చేస్తున్నాడు థమన్. నందమూరి ఫ్యాన్స్ మాత్రం బాలయ్య గురించి.. వీర సింహా రెడ్డి సినిమా గురించి థమన్ మాటల్లో వినాలని.. ఆయన ఇచ్చే హైప్ చూడాలని ఆశపడ్డారు. అది మాత్రం కుదరలేదు. సినిమా అనుకున్న విధంగా సూపర్ హిట్ అయితే సక్సెస్ మీట్ లో థమన్ తన అనుభూతిని ప్రేక్షకులతో పంచుకునే ఛాన్స్ ఉంది. అఖండ తో బాలయ్య థమన్ కాంబో హాట్ టాపిక్ గా మారింది. అఖండ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి థమన్ ఇచ్చిన మ్యూజిక్ భం భం అంటూ స్పీకర్లే పగిలి పోయాయి. ఆ ఊపు ఏమాత్రం తగ్గకుండా వీర సింహా రెడ్డి సినిమా కు మ్యూజిక్ ఇచ్చాడట థమన్.

## 6వేల కోట్ల ఆర్జనతో నాలుగో సంపన్న నటుడు?



పఠాన్ విడుదలకు ముందు SRK అభిమానులకు అదిరిపోయే మరో శుభవార్త అందింది. కింగ్ ఖాన్ మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నాడు. ప్రపంచంలోనే అత్యంత సంపన్న నటుల్లో 4వ స్థానంలో షారూఖ్ ఖాన్ నిలిచాడు. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆదివారం ట్విట్టర్ లో ప్రపంచంలోని అత్యంత సంపన్న నటుల జాబితాను విడుదల చేసింది.ఈ జాబితా ప్రకారం బాలీవుడ్ కింగ్ ఏడాది సంపాదన నికర విలువ 770 మిలియన్ డాలర్లు. కింగ్ ఖాన్ టామ్ క్రూజ్- జాకీ చాన్ జార్జ్ క్లూనీ- రాబర్ట్ డీ నీరో వంటి టాప్ స్టార్లను రేసులో వెనక్కి నెట్టాడు. 770 మిలియన్ డాలర్లు అంటే సుమారు 6376 కోట్లు. 6000 కోట్లు పైగా సంపాదన అంటే ఒకసారి ఊహించుకోండి. అవతార్ 2 చిత్రం తొలి వీకెండ్ లో సంపాదించినంత.వరల్డ్ రిచెస్ట్ స్టార్స్ జాబితా ప్రకారం షారుఖ్ ఖాన్ సంపద 770 మిలియన్ డాలర్లు కాగా టామ్ క్రూజ్ .. జాకీ చాన్ సంపదలు వరుసగా 620 మిలియన్ డాలర్లు. ..520 మిలియన్ డాలర్లు. ఇంకా ఈ జాబితాలో వరల్డ్ బెస్ట్ యాక్టర్స్ ఉన్నారు. జెర్రీ సీన్ ఫెల్డ్ .. టైలర్ పెర్రీ లు సుమారు ఒక (1) బిలియన్ డాలర్ సంపాదనతో టాప్ 1 .. టాప్ 2 స్థానాలను దక్కించుకోగా 800 మిలియన్ డాలర్ల సంపాదనతో డ్వేన్ జాన్సన్ మూడో స్థానంలో నిలిచాడు. అంటే షారూఖ్ కంటే అతడు ఒక మెట్టు ముందున్నాడు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com